www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
06 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:355

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



..మిగతా 2 లో

## ప్రతి 50 కిలోమీటర్లకు ఒక బ్లడ్ బ్యాంక్

- అదే లక్ష్యంగా పని చేయాలి: గవర్నర్ తమిళిసై



## ఈ గట్టునేమో స్కీమ్ లు
# ఆ గట్టునేమో స్కాంలు

- తెలంగాణలో కాంగ్రెస్ చచ్చిన పీనుగ
- కాంగ్రెస్ కు అధికారంపై దింపుడు కళ్లెం ఆశ
- మేం ఎవరికీ బి టీమ్ కాదు... మాది తెలంగాణ టీమ్
- షాద్ నగర్ సభలో మంత్రి కేటీఆర్.

**షాద్ నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో ఎన్నికలు వస్తుండటంతో సంక్రాతి గంగిరెద్దుల్లా వచ్చేవారితో జాగ్రత్తగా ఉండాలని,కాంగ్రెస్, బీజేపీ నాయకులు మనను మోసం చేసేందుకు చూస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ కు అధికారం అంటే రాష్ట్రానికి అంధకారమేనని రాష్ట్ర ఐటీ పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్తూరు నూతన మున్సిపాలిటీ, నందిగామ మండలం చాకలిదానిగుట్ట తండా గ్రామపంచాయతీ భవనం ను ప్రారంభించిన ఆయన అనంతరం స్థానిక పత్తి మార్కెట్లో స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి నివేదిక బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండాదాదాపు 25 లక్షల విలువ చేసే ఇళ్లను నిరుపేదలకు పంచుతున్నామని వెల్లడించారు.గడిచిన తొమ్మిదినరేళ్లలో తెలంగాణ బాగుపడ్డదా,చెడిపోయిందా అన్నది ప్రజలు ఆలోచించాలన్నారు.

**24గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.**

దేశంలో రైతులకు 24గంటలు కరెంట్ ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే నని,అయితే 24గంటలు కరెంట్ వస్తలేదనే కాంగ్రెస్ నాయకులు ఏ ఊరికైనా వెళదాం. అక్కడ కరెంట్ తీగలు పట్టుకొని చూడండి కరెంట్ వస్తుందా లేదా తెలుస్తుంది అని కేటీఆర్ అన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటుతో వ్యవసాయం ఆగం అవుతుందన్నారు. చచ్చిన పీనుగల మారిన కాంగ్రెస్ వి అధికారం పై దింపుడు కళ్లెం ఆశలని ఆయన ఎద్దేవా చేశారు. తాగు నీటి కష్టాలు, కరెంట్ కష్టాలు తీర్చినం. గతంలో తాగునీటి కోసం ఎంత గోస ఉండేదన్నారు. మా ఆడబిడ్డలు రోడ్ల మీదకు వచ్చి యుద్ధాలు చేయక తప్పని పరిస్థితి ఉండేది. ట్యాంకర్ వస్తే పట్టణాలలో,గ్రామాలలో గుమిగూడి యుద్ధాలు చేసే పరిస్థితి ఈ రోజు ఉందా? ఆలోచించాలన్నారు. ఇంటింటికీ నల్లాపెట్టి నీళ్లు ఇస్తా.. నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగ.. అని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తప్ప.. ఈ దేశంలో ఎవరన్న ఉన్నరా.. ఒక్క సారి ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ వచ్చాక రూ.200 ఉన్న పింఛన్ రూ. 2వేలు అయ్యిందని,తాము అధికారంలో ఉన్నప్పుడు 2 వందలకంటే ఎక్కువ పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు నాలుగు వేలు అంటే నమ్మే స్థితిలో ప్రజలు

..మిగతా 2 లో

## కేటీఆర్ సభలో ఆశావర్కర్ల ఆందోళన

- అధిక వేతనాలు ఇస్తున్నది తెలంగాణానే అన్న కేటీఆర్.
- అయినా పట్టువీడని ఆశావర్కర్లు.



**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ లో జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తున్నపుడు అకస్మాత్తుగా ఆశావర్కర్లు మధ్యలో లేచి ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లు తీర్చాలని అరుస్తూ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ ఆశావర్కర్లకు ఏ రాష్ట్రంలో ఇవ్వనంతగా వేతనాలు

..మిగతా 2 లో



## పాలకుర్తి పట్టనోడు..
# ములుగులో నీతులు చెప్తుండు

డబ్బుల సంచులకు, ప్రజా సేవకు మధ్య యుద్ధం మొదలైందని, బీఆర్ఎస్ మంత్రులకు పక్క నియోజకవర్గాల మీద ఉన్న ప్రేమ తమ నియోజకవర్గాల అభివృద్ధి మీద ఎందుకు లేదని కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రశ్నించారు. గురువారం కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తలపెట్టిన 'గడప గడపకు కాంగ్రెస్––పల్లె పల్లెకు ఝాన్సమ్మ' కార్యక్రమాన్ని దేవరుప్పల మండలం, రామరాజుపల్లిలో సీతక్క హాజరై ప్రారంభించారు. సీతక్క, ఝాన్సీరెడ్డికి డప్పు చప్పుల్లతో, గ్రామ మహిళలు కాంగ్రెస్‌శ్రేణులు భారీ సంఖ్యలో మంగళహారతులతో ఎదురెల్లి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రజల వద్దకు చేర్చేందుకు 'గడప గడపకు కాంగ్రెస్' పార్టీ నినాదంతో కాంగ్రెస్ ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభిస్తున్నామని చెప్పారు.

- ఐలమ్మ స్ఫూర్తితో ఝాన్సమ్మను గెలిపించాలి
- పోరాట గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగరేయాలి
- కాంగ్రెస్ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపు
- నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చకు మంత్రి సిద్ధమా?
- 130 ఏండ్లుగా కాంగ్రెస్‌పార్టీ కాంగ్రెస్‌గానే ఉంది..
- 20 ఏండ్లకే టీఆర్ఎస్ బీఆర్ఎస్‌అయ్యింది..
- పాలకుర్తి ప్రజా సంకల్పయాత్రలో సీతక్క ఎద్దేవా



**పాలకుర్తి , విశాల భారతి:** తెలంగాణ వస్తే ప్రజల జీవితాలు బాగు పడతాయని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని, 'కానీ అక్కడో కుటుంబం, ఇక్కడో కులం అభివృద్ధి తప్పా.. ప్రజలు అభివృద్ధి చెందలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల బాధలు తీర్చాలని గ్యారంటీ కార్డులను ప్రకటిస్తే.. బీఆర్ఎస్‌మంత్రులు .. ఆ హామీలపై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని సీతక్క ఫైర్‌అయ్యారు. 'కాంగ్రెస్ పార్టీలో సీఎంలు మారుతారని, పార్టీకే వారంటీ లేదని మాట్లాడుతున్న వాళ్లు .. కాంగ్రెస్‌పార్టీలోని సెక్యులరిజం వల్ల దళిత నాయకుడు పార్టీ దేశాధ్యక్షుడు కాగలిగాడన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ముగ్గురు సీఎంలు బీసీలే అయ్యారని, బీఆర్ఎస్‌పార్టీ దళితుడిని సీఎం చేస్తా అని వాళ్లే రాజ్యమేలుతున్నారని విమర్శించారు. 130 ఏండ్లుగా కాంగ్రెస్‌పార్టీ కాంగ్రెస్ గానే ఉందని, 20 ఏండ్లకే టీఆర్ఎస్ బీఆర్ఎస్ అయ్యిందని ఎద్దేవా చేశారు. ఎవరికి వారెంటీ ఉందో ప్రజలు త్వరలోనే తేల్చుతారన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని హితవు పలికారు. నైజాం గాడి రజాకార్లను పైజాం ఊడిందాక తరిమికొట్టిన గడ్డ పాలకుర్తి అని, ఈ సారి ప్రజలు ఇక్కడి మంత్రిని కూడా అలాగే తరిమికొట్టడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాబోతుందని సీతక్క ధీమా వ్యక్తం చేశారు. ఇక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు సవాల్ విసిరిన ములుగు ఎమ్మెల్యే సీతక్క పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిపై చర్చకు ఛాలెంజ్ చేశారు. పాలకుర్తిలో ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలు తెచ్చానని ఎర్రబెల్లి దయాకర్ రావు గొప్పలు చెప్పుకుంటున్నారు

..మిగతా 2 లో




..మిగతా 2 లో

# నేడు బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా..
- ఎన్నికల ముందు హడావుడిగా స్కీమ్

## బాబుకు మరో 14 రోజుల రిమాండ్

- టీడీపీ శ్రేణుల ఆశలు ఆవిరి?
- బెయిల్, కస్టడీ పిటిషన్లు వాయిదా



**విశాలభారతి, హైదరాబాద్:** చంద్రబాబుకి ఇది మరో షాక్. రిమాండ్ ముగిసిన తర్వాత బెయిల్ పై ఆయన బయటకొస్తాడనుకుంటున్న టీడీపీ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. ఆయన రిమాండ్ ని పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈనెల 19 వరకు చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉండాల్సిందేనని తేలిపోయింది. ఈరోజుతో ఆయన రిమాండ్ ముగుస్తున్న సందర్భంలో ఆయన్ను వర్చువల్ గా జడ్జి ఎదుట హాజరుపరిచారు. అయితే


..మిగతా 2 లో

# ఆర్టీసీ చైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

## రైతు బంధు సమితి అధ్యక్షుడిగా రాజయ్య

- ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందికంటి శ్రీధర్
- అసంతృప్తులకు నామినేటెడ్ పోస్టులు







**విశాల భారతి, హైదరాబాద్:** వచ్చే ఎన్నికల్లో టికెట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్న ఇద్దరు సీనియర్ నేతలకు కార్పొరేషన్ పదవుల్ని ప్రభుత్వం కట్టబెట్టింది. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఆర్టీసీ చైర్మన్‌గా నియమించగా, మరో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు రైతు బంధు సమితి అధ్యక్ష పదవిని అప్పగించారు. ఈ మధ్యే పార్టీలో చేరిన నందికంటి శ్రీధర్ ను ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా సర్కారు నియమించింది. మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేశ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**అనుకున్నట్లుగానే పదవుల కేటాయింపు**

జనగామ, స్టేషన్ ఘన్ పూర్ లో సీట్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్న దృష్ట్యా సిట్టింగ్ ఎమ్మెల్యేలైన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, టి.రాజయ్యకు కీలక పదవులు కట్టబెడతారన్న ప్రచారం జరిగింది. ఈ ఇద్దరికీ ఆర్టీసీ, రైతు బంధు సమితి అప్పగిస్తారని ముందునుంచీ ప్రచారం సాగింది. జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి బరిలోకి దిగనుండగా.. స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరికి టికెట్ కేటాయించారు. ముందునుంచీ ఉప్పు, నిప్పులా ఉన్న రాజయ్య, శ్రీహరిని ఈ మధ్యనే హైదరాబాద్ పిలిపించుకున్న కేటీఆర్.. ఇద్దరినీ మళ్లీ కలిపారు. అప్పట్నుంచి వీరిద్దరికీ త్వరలోనే కీలక పదవులు దక్కుతాయని పార్టీలో జోరుగా ప్రచారం నడుస్తున్న వేళ.. ప్రభుత్వం అనుకున్నట్లుగా యాదగిరిరెడ్డి, రాజయ్యలకు పదవులు కట్టబెట్టింది.

# కూల్ కమిటీస్

- అసంతృప్తులను తగ్గించుకొనేందుకు బీజేపీ వ్యూహం
- జంపింగ్ నేతలకు పదవుల ఎర?
- ఉంటారా? పోతారా?

..మిగతా 2 లో





## బీఎల్ సంతోష్ ను అరెస్ట్ చేసే దమ్ముందా?

- ఇప్పుడు హైదరాబాద్ లో ఉన్నాడు
- ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా కేసు ఎంతవరకు వచ్చింది
- పీసీసీ చీఫ్ రేవంత్ ట్వీట్

**విశాలభారతి, హైదరాబాద్:** బీఆర్ఎస్ సర్కార్‌ను ఉద్దేశించి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం దేశ వ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. తాజాగా ఇదే అంశాన్ని గుర్తు చేస్తూ ట్వీట్ చేశారు. ''కేసీఆర్! మీ ఎమ్మెల్యేలకు బీజేపీ ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొర పెట్టుకున్నది యాదికున్నదా?, అదే తెలంగాణలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఇద్దరు తోడు దొంగలు ఆడిన నాటకం గుర్తొచ్చిందా?, ఆ కేసుకు ఏడాది కావొస్తున్న శుభ సందర్భంలో.. మీ సర్కారును కూలదోస్తామన్న కుట్రదారు హైదరాబాద్ వచ్చిండటగా?, ఇన్నాళ్లు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటిరి. మరి ఇప్పుడైనా ఆయన్ని అరెస్టు చేసే దమ్ముందా?, ఆ కట్టుకథను ప్రజలు మర్చిపోతారులే అని అతిథ్యమిస్తారా? లేక సిట్‌ను నిద్రలేపి అరెస్టేమైనా చేస్తారా?, తెలంగాణ చూస్తోంది... మీ సమాధానం కోసం..!!.'' అంటూ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రేవంత్ ట్వీట్ చేశారు.



# ఈ గట్టునేమో స్కీమ్ లు ఆ గట్టునేమో స్కాంలు

మొదటిపేజీ తరువాయి

లేరన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములు ఇచ్చేది లేదు చచ్చేది లేదని వారి మాటలు నమ్మొద్దని హితవు చెప్పారు.

**కాంగ్రెస్, బీజేపీలకు తాతలా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో.**

త్వరలోనే కేసీఆర్ భారీ స్కీములు ప్రకటించబోతున్నారని, కాంగ్రెస్, బీజేపీలకు తాతలా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉండబోతుందన్నారు.లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో ఆందోళన అవసరం లేదని, ప్రస్తుతం కొల్లాపూర్, ఉదండాపూర్, కరివేన, ఏదుల ,లక్నాపూర్ పనులు పూర్తి కాగానే మొదలవుతుందన్నారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో ఆందోళన చేసి కేసులు పెట్టిన నాయకులే ఇప్పుడు ప్రాజెక్టు గురించి అడగడం హాస్యాస్పదమన్నారు. రేవంత్ రెడ్డి లాంటి ఆర్ఎస్ఎస్ నాయకుడు పార్టీలో ఉంటే పార్టీ సర్వనాశనం అవుతుందని వాళ్ల పార్టీ నేత అమరేందర్ సింగ్ స్వయంగా చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ వాళ్ళు తమను బీజేపీ కి బి టీమ్ అంటున్నారని, బీజేపీ వాళ్ళు కాంగ్రెస్ కి బి టీమ్ అంటున్నారని తాము ఎవరికి బి టీమ్ గా ఉండాల్సిన ఖర్మ పట్టలేదని, తమది తెలంగాణ ప్రజల టీమ్ అని ఆయన అన్నారు. ఈ గట్టునేమో స్కీమ్ లు,ఆ గట్టునేమో స్కాం లు అని నియోజకవర్గ ప్రజలు ఏ గట్టున వుంటారో ఆలోచించుకోవాలన్నారు.

**ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం..**

షాద్ నగర్ బహిరంగ సభ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిని సంక్షేమాన్ని నిద్రలో కూడా మర్చిపోకుండా పనిచేసే ఉద్యమ నాయకుడు అంజయ్య యాదవ్ అని కొనియాడారు. పాలమూరు జిల్లాలో తొలిసారి ముఖ్యమంత్రి జడ్పిటిసి స్థానాన్ని గెలిచి పార్టీకి కొండంత ధైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి అని, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడనీ ప్రశంసించారు. ఇది నాకు ఎన్నికల సభలా కాకుండా అంజయ్య యాదవ్ విజయోత్సవ సభలా కనిపిస్తుందన్నారు. మళ్లీ అంజయ్య యాదవ్ వస్తాడని లక్ష్మీదేవి పల్లి నీటిని, పక్కా గృహాలను అందరికీ అందేలా చేస్తాడని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కోరిక మేరకు సిద్ధాపూర్ లో 334 ఎకరాలలో ఐటి హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గం చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి షాద్ నగర్ వరకు మెట్రో రైలు ఏర్పాటు అవుతుందని వెల్లడించారు. 4,669 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అంజయ్య యాదవ్ కావాలా.. అధికారం వస్తే అడ్డంగా దోచునే కాంగ్రెస్ నాయకులు కావాలా.. ప్రజలు తేల్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్, జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి, చేవెళ్ల కార్తీక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఇందిర, బీశ్వ కిష్టయ్య, ఎంపీపీలు రవీందర్ యాదవ్, ప్రియాంకశివశంకర్ గౌడ్, జెడ్పిటిసి శ్రీలత, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకుర్తి పట్టనోడు.. ములుగులో నీతులు చెప్తుండు



మొదటిపేజీ తరువాయి



అంటూ మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్ని కళాశాలలు తెచ్చారు? వంద పడకల ఆసుపత్రి ఇస్తామన్నారు ఇచ్చారా? అంటూ ప్రశ్నించారు. మంత్రి నియోజకవర్గమైన పాలకుర్తిలో, తన నియోజకవర్గమైన ములుగులో అభివృద్ధి ఎలా ఉందో చూద్దామా అంటూ సవాల్ విసిరారు. ఎవరు ఎలాంటి వారో ప్రజలే నిర్ణయిస్తారు అంటూ ఎమ్మెల్యే సీతక్క దయాకర్ రావుకు చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, దేవరుప్పుల, కోడకండ్ల, పాలకుర్తి మండల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు దరావత్ రాజేష్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్,ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

**సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు**

ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఉద్యోగి ఓడపెల్లి అంజయ్య, ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పులిపంపుల.సురేష్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత. నిఖిల్,యూత్ అధ్యక్షుడు కొంగరి.ఉమేష్,కిషన్,ఉపేందర్,రమేష్,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం

**విశాలభారతి, హైదరాబాద్:** ఇటీవల అనారోగ్యానికి గురైన సీఎం కేసీఆర్.. పూర్తిగా కోలుకున్నారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత ఆయన తొలిసారిగా రేపు ప్రజల ముందుకు రాబోతున్నారు. మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ లో అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభిస్తారు. శుక్రవారం ఉదయం 8:45 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు సీఎం కేసీఆర్. స్కూల్ పిల్లలకు తన చేతుల మీదుగా అల్పాహారాన్ని అందిస్తారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం మొదలవుతుంది.

**23లక్షల మందికి లబ్ధి..**

రాష్ట్ర వ్యాప్తంగా 27,147 పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం లభిస్తుంది. ప్రతిరోజూ పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాల ముందే అల్పాహారం కార్యక్రమం మొదలవుతుంది. దీనికి సంబంధించిన మెనూ కూడా ఖరారైంది.

**బ్రేక్ ఫాస్ట్ మెనూ..**

- సోమవారం - ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
- మంగళవారం - పూరి, ఉల్లగడ్డ కుర్మా లేదా టమాటా బాత్, చట్నీ
- బుధవారం - ఉప్మా, సాంబార్ లేదా కిచిడి, చట్నీ
- గురువారం - మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్
- శుక్రవారం - ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ
- శనివారం - పొంగల్/సాంబార్ లేదా వెజిటబుల్ పలావ్, రైతా, ఉల్లగడ్డ కుర్మా

మెనూ విషయంలో ఇటీవల అధికారులు సమావేశమై చర్చించారు. అనంతరం అన్ని ప్రాంతాల విద్యార్థులకు ఇష్టమైన పదార్థాలతో మెనూ సిద్ధం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ స్కూల్ పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. ప్రస్తుతం తమిళనాడులో మధ్యాహ్న భోజనంతోపాటు, ఉదయం బ్రేక్ ఫాస్ట్ కూడా అందిస్తున్నారు. తమిళనాడు తరహాలోనే తెలంగాణలో కూడా ఉచిత బ్రేక్ ఫాస్ట్ పథకానికి శ్రీకారం చుట్టారు.

# ప్రతి 50 కిలోమీటర్లకు ఒక బ్లడ్ బ్యాంక్

**హైదరాబాద్,విశాలభారతి:** ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ ఏర్పడిందని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన రెడ్‌క్రాస్ ప్రతినిధులతో రాజ్‌భవన్‌లో గవర్నర్ సమావేశమయ్యారు. త్వరలో రెడ్‌క్రాస్‌లో కొత్తవారికి సభ్యత్వం ఇస్తామని.. 20,000 మందిని సభ్యులుగా చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తమిళిసై చెప్పారు. ఎన్జీఓలను స్వచ్ఛంద సేవా సంస్థలను రెడ్‌క్రాస్ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేసి.. సంస్థ కార్యకలాపాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 8 బ్లడ్ బ్యాంకులున్నాయని.. ప్రతి జిల్లాకొకటి ఏర్పాటే



లక్ష్యంగా కృషి చేస్తున్నామని రెడ్‌క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా చెప్పారు. త్వరలో హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొత్తగా కేంద్రాలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సీపీఆర్ విధానంపై రెడ్క్రాస్ సొసైటీ.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 42 శిబిరాల ద్వారా 12,855 మందికి శిక్షణ ఇచ్చిందని అజయ్మిశ్రా తెలిపారు.



# కేటీఆర్ సభలో ఆశావర్కర్ల ఆందోళన

మొదటిపేజీ తరువాయి


ఇస్తున్నామని, భవిష్యత్తులోనూ వారికి తప్పకుండా వేతనాలు పెంచుతామని అన్నారు. అయితే ఇంత చేసిన సభలో ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్ల తీరును వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అయితే సభ ముగిసిన తరువాత ఆశావర్కర్లు పత్తి మార్కెట్ ముందు పాత జాతీయ రహదారిపై బయట ఆందోళన చేశారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. మంత్రి కేటీఆర్ ప్రసంగం పూర్తి అయ్యేవరకు ఆశా కార్యకర్తలు నిరంతరంగా నిరసన తెలిపారు. ఆశ కార్యకర్తలను నిరోధించడంలో పోలీసులు విఫలమయ్యారని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశ కార్యకర్తల వల్ల సభకు చెడ్డ పేరు వచ్చిందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తూరు మండలం నుండి ఆశా కార్యకర్తలు ఇక్కడ పెద్ద ఎత్తున చేరుకోవడం గమనార్హం.

# ఎర్రబెల్లి వ్యాఖ్యలను ఖండిస్తున్న

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
- **మంత్రి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ హస్తం**
- **కేంద్ర ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేస్తాం**
- **ఈసీ వెంటనే ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి**
- **నకిరేకల్ లో భారీ ఎన్నికల సన్నాహక ర్యాలీ**



విశాలభారతి, హైదరాబాద్:
వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గ్రామాలకు అత్యధిక నిధులు కేటయించాలని పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం అధికార దుర్వినియోగమేనని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్, నకిరేకల్ లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.మంత్రి వ్యాఖ్యలపై త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తం ఉన్నట్లు ఆరోపించారు.తక్షణమే ఎన్నికల సంఘం మంత్రిపై చర్యలు తీసుకొని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా నివారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార బీఆర్ఎస్ నేతలకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రకటించే తాయిళాలకు ప్రజలు మోసపోవద్దన్నారు.ప్రతిపక్ష నేతల ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని అన్నారు. మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఉన్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించే చర్లగూడెం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం మీనామీషాలు లెక్కిస్తుందని, తక్షణమే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడంలేదన్నారు.బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో భూసేకరణ జరుగలేదన్నారు. మూసీ ప్రాజెక్టు ఆధునీకరణ చేయలేదన్నారు.పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు పట్టించుకోవడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఐటిపాముల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మించడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.సూర్యాపేటలో బీసీ నేత జానయ్యను చంపేందుకు మంత్రి జగదీష్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని,జానయ్య ప్రాణాలకు హాని జరిగితే బీఎస్పీ శ్రేణులు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు. సూర్యాపేటలో ఉన్నత విద్యావంతురాలైన మేడి ప్రియదర్శిని నకిరేకల్ లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



# బాబుకు మరో 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి

జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు, రిమాండ్ ను రెండు వారాలు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా..**

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్, ఆయన్ను కస్టడీ కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. రేపు మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. ఈ రెండు పిటిషన్లపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. రేపు మరోసారి కోర్టులో వాదనలు కొనసాగుతాయి.

**ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ కేసుల అప్డేట్..**

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ నెట్ కేసులు కూడా చంద్రబాబుని వెంటాడుతున్నాయి. ఈ రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్ల విచారణ వ్యవహారం ఏపీ హైకోర్టులో ఉంది. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టు ఇదివరకే తీర్పు రిజర్వ్ చేసింది. ఈరోజు ఫైబర్ నేట్ కేసు వ్యవహారంలో కూడా అదే జరిగింది. ఈ కేసులో కూడా ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు చంద్రబాబు. ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారని, రెండేళ్ల క్రితం కేసుపెట్టినా అప్పట్లో ఆయనకు నోటీసులు ఇవ్వలేదని, హఠాత్తుగా ఆయన పేరును చేర్చారని చంద్రబాబు తరపు న్యాయవాదులు తమ వాదన వినిపించారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది.

# అజహారుద్దీన్పై వేటు

- **జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ కీలక నిర్ణయం**
- **ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు**

**విశాలభారతి, హైదరాబాద్ :** మాజీ క్రికెటర్ మహ్మద్ అజహారుద్దీన్కు గట్టి దెబ్బ పడింది. హెచ్ సీఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై వేటు పడింది. ఈ మేరకు జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ అనర్హత వేటు వేసింది. గతంలో ఏకకాలంలో హెచ్‌సీఏ, డెక్కన్ బ్లూస్ క్లబ్ అధ్యక్షుడిగా అజహరుద్దీన్ వ్యవహరించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉండి నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిటీ అనర్హత వేటు వేసింది. ఈ మేరకు హెచ్‌సీఏ ఓటరు జాబితా నుంచి అజహరుద్దీన్ పేరును తొలగిస్తూ కమిటీ నిర్ణయం తీసుకుంది. హెచ్‌సీఏ ఎన్నికలకు గత నెల 30న నోటిఫికేషన్ విడుదలైంది. హెచ్‌సీఏ ఎన్నికల అధికారి వీఎస్ సంపత్ నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి, ఈసీ పోస్టులకు అక్టోబర్ 11 నుంచి 13 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 14న నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 16వ తేదీ లోపు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పించారు. 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనున్నారు. అజహరుద్దీన్, ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాల నేపథ్యంలో హెచ్‌సీఏకు సంబంధించి పలు కేసులు కోర్టుల్లో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై పలుమార్లు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఈ గందరగోళాన్ని తొలగించేందుకు ఎన్నికలు నిర్వహించడమే సరైన మార్గమని ఇటీవల అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. గత ఏడాది ఆగస్టు 22న హెచ్‌సీఏ పర్యవేక్షణ కోసం జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయగా.. ఆ కమిటీ సభ్యుల్లోనూ విభేదాలు తలెత్తాయి. దీంతో ఆ కమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు.. హెచ్‌సీఏ రోజువారీ కార్యకలాపాల నిర్వహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను.. మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావుకు అప్పగించింది.

# కూల్ కమిటీస్

**విశాలభారతి, హైదరాబాద్ :**

అసంతృప్తులను సంతృప్తి పరిచేందుకు బీజేపీ రంగంలోకి దిగింది. మాజీ ఎంపీలకు కొన్ని పదవులు కట్టబెట్టింది. పలు కమిటీలు ఏర్పాటు చేసి వారికి అవకాశం కల్పించింది. మరి అసంతృప్త నేతలు చల్లబడతారా? లేక పార్టీ మారతారా? అన్నది ఇంట్రెస్టింగ్ మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయి. రేపో.. ఎల్లుండో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం బృందం గత మూడు రోజులుగా తెలంగాణలో పర్యటిస్తోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిపోర్టును కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేయనుంది. ఇక అన్ని పార్టీలు కూడా ఎన్నికల మూడ్‌లోకి వచ్చేశాయి. ఇప్పటికే రెండు సార్లు ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించేశారు. అలాగే తెలంగాణ మంత్రులు కూడా బిజిబిజీగా తిరిగేస్తున్నారు. ఇంకోవైపు కాంగ్రెస్ నేతలు కూడా జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇలా అన్ని పార్టీల నేతలు ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు.తెలంగాణ బీజేపీ కూడా కదనరంగంలోకి దిగేసింది. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల కోసం 14 కమిటీలను బీజేపీ నియమించింది.

**కమిటీలు ఇలా..**

- పబ్లిక్ మీటింగ్స్ కమిటీ కన్వీనర్‌గా బండి సంజయ్
- సోషల్ మీడియా కన్వీనర్ గా ఎంపీ ధర్మపురి అర్వింద్
- సోషల్ ఔట్రీచ్ కమిటీ కన్వీనర్‌గా ఎంపీ లక్ష్మణ్
- మీడియా కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే రఘునందనరావు
- చార్జ్‌షీట్ కమిటీ కన్వీనర్‌గా మురలీదర రావు
- మ్యానిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా మాజీ ఎంపీ వివేక్
- స్క్రీనింగ్ కమిటీ కన్వీనర్‌గా కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి
- ఆందోళనల కమిటీ కన్వీనర్‌గా విజయశాంతి




# అట్టహాసంగా ఆదూరి గ్రూప్ మెగా ప్రాజెక్ట్స్ బ్రోచర్ లాంచింగ్

- **హెచ్ఎండిఏ, డీటీసీపీ, మెగా గేటెడ్ ఫార్మ్ ల్యాండ్ వెంచర్లను ప్రారంభించిన ఆదూరి చైర్మన్**
- **ముఖ్య అతిధి గా జాతిరత్నాలు ఫేమ్ ఫారియా అబ్దుల్లాహ్**



**హైదరాబాద్,విశాలభారతి:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆదూరి గ్రూప్ ఒకేసారి మూడు మెగా ప్రాజెక్ట్స్ ని ప్రారంభించింది. గురువారం మాదాపూర్ లోని శిల్ప కళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదూరి గ్రూప్ నూతనంగా ప్రారంభిస్తున్న "ఐకానిక్ 4, డ్రీం వ్యాలీ 2, గోల్డెన్ హైట్స్" ప్రాజెక్ట్స్ బ్రోచర్ ను సంస్థ డైరెక్టర్లతో కలిసి, ఆదూరి చైర్మన్ రామాంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జాతిరత్నాలు ఫేమ్ ఫారియా అబ్దుల్లాహ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆదూరి చైర్మన్ రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకి అందుబాటు ధరలో నివాస స్థలం కల్పించాలన్న లక్ష్యంతో హెచ్ఎండిఏ, డీటీసీపీ మరియు మెగా గేటెడ్ ఫార్మ్ ల్యాండ్ వెంచర్లను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కామాక్షి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మధుసుధన్ రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు వీర భద్ర, బాలరాజ్, ఆర్యన్, బి ఎన్ వీ కృష్ణ, దొరస్వామి, లాలూ నాయక్, అనిల్ కుమార్, లక్ష్మణ్, కమల్, పండరీనాథ్, మహేష్ మరియు డైరెక్టర్లు, సినీ నటుడు కేవీ ప్రదీప్, మోటివేషనల్ స్పీకర్ శ్రీపాదరం, సంస్థ ఉద్యోగులు, మార్కెటింగ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ఉన్న మీడియాను రక్షించుకుందాం

- **రాష్ట్ర సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరుశ్‌రాజ్**

**విశాల భారతి, హైదరాబాద్:** పథకం ప్రకారం మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఉద్యమాలతోనే తగినరీతిలో బుద్ధి చెబుతామని రాష్ట్ర సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరుశురాజ్ హెచ్చరించారు. న్యూస్ క్లిక్ జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ గురువారం బషీర్‌బాగ్ ఐజేయూ, టీయూడబ్ల్యూజే ఆఫీసుల నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు జర్నలిస్టులు, పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌విగ్రహం వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి హాజరైన పరుశ్‌రాజ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తపరచగల హక్కు హరించుకుపోయే పరిస్థితులు రోజురోజుకు పెరుగుతుండడంతో వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్న మీడియాను రక్షించుకునేందుకు పార్టీలు, ప్రజాసంఘాలు ముందుకురావాలని కోరారు. న్యూస్ క్లిక్ అనే సంస్థకు అస్తిత్వం లేకుండా చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా దాడి చేసిందని వివరించారు. ఇలాంటి సంస్థలను అణిచివేస్తే రేపటి ఎన్నికల్లో తిరుగు ఉండదని ఆలోచనలతోనే కేంద్రం పెద్దలు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సంస్థలను అణిచివేస్తే ప్రజల గొంతుక వినబడే అవకాశం ఉండదని, యథేచ్ఛగా తమ ఆధిపత్యం సాగించవచ్చని పాలకులు అనుకుంటున్నారన్నారు. అణిచివేతతో ప్రజాగొంతులు ఆగుతాయంటే వారి అజ్ఞానమని, మరింత బలంగా వినబడుతాయని హెచ్చరించారు. టీజేఎస్‌ప్రెసిడెంట్ ప్రొఫెసర్‌కోదండరాం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేశ్ కుమార్, కల్లూరి సత్యనారాయణ, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శంకర్ గౌడ్, షౌకత్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏ రాజేశ్, బి. కిరణ్ కుమార్, కల్కూరి రాములు, జనం సాక్షి ఎడిటర్‌రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.




# అణిచివేతతో ప్రజాగొంతులను ఆపలేరు

- **ప్రమాదంలో ఉన్న పత్రికా స్వేచ్ఛను రక్షించుకుంటాం**
- **రాష్ట్ర సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరుశ్‌రాజ్**

**విశాల భారతి, హైదరాబాద్:** పథకం ప్రకారం మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఉద్యమాలతోనే తగినరీతిలో బుద్ధి చెబుతామని రాష్ట్ర సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరుశురాజ్ హెచ్చరించారు. న్యూస్ క్లిక్ జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ గురువారం బషీర్‌బాగ్ ఐజేయూ, టీయూడబ్ల్యూజే ఆఫీసుల నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు జర్నలిస్టులు, పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌విగ్రహం వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి హాజరైన పరుశ్‌రాజ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తపరచగల హక్కు హరించుకుపోయే పరిస్థితులు రోజురోజుకు పెరుగుతుండడంతో వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్న మీడియాను రక్షించుకునేందుకు పార్టీలు, ప్రజాసంఘాలు ముందుకురావాలని కోరారు. న్యూస్ క్లిక్ అనే సంస్థకు అస్తిత్వం లేకుండా చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా దాడి చేసిందని వివరించారు. ఇలాంటి సంస్థలను అణిచివేస్తే రేపటి ఎన్నికల్లో తిరుగు ఉండదని ఆలోచనలతోనే కేంద్రం పెద్దలు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సంస్థలను అణిచివేస్తే ప్రజల గొంతుక వినబడే అవకాశం ఉండదని, యథేచ్ఛగా తమ ఆధిపత్యం సాగించవచ్చని పాలకులు అనుకుంటున్నారన్నారు. అణిచివేతతో ప్రజాగొంతులు ఆగుతాయంటే వారి అజ్ఞానమని, మరింత బలంగా వినబడుతాయని హెచ్చరించారు. టీజేఎస్‌ప్రెసిడెంట్ ప్రొఫెసర్‌కోదండరాం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేశ్ కుమార్, కల్లూరి సత్యనారాయణ, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శంకర్ గౌడ్, షౌకత్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏ రాజేశ్, బి. కిరణ్ కుమార్, కల్కూరి రాములు, జనం సాక్షి ఎడిటర్‌రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్.. నీ కొడుకును సీఎం అభ్యర్థిగా ప్రకటించే దమ్ముందా?

- **ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకున్న మీ చరిత్ర తెల్వదా?**
- **నెలరోజులుగా బయటకు ఎందుకు వస్తలేవు..?**
- **ట్రిబ్యునల్ ఏర్పాటు, పసుపుబోర్డు, గిరిజన వర్శిటీపై స్పందించరా?**
- **బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఫైర్**



**విశాల భారతి, హైదరాబాద్ :** కేసీఆర్ తన కొడుకును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే దమ్ముందా? అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆయనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే బీఆర్ఎస్ పార్టీ చీలిపోతుందని, మెడమీద తలకాయ ఉన్నోళ్లెవరూ ఆ పార్టీకి ఓట్లేయబోరని చెప్పారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యేలు యెండల లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీధర్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ ఎస్. ప్రకాశ్ రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి లతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. పసుపు బోర్డు, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుతో పాటు తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న క్రిష్ణా ట్రిబ్యునల్ కు విధివిధానాలు ఖరారు చేస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధాని మోదీకి, కేంద్ర కేబినెట్ కు ధన్యవాదాలు తెలిపారు. క్రిష్ణా జలాల వాటా, వివాదాలు పరిష్కారం కాబోతున్నాయన్నారు. ఎడారిగా మారిన దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం అయ్యే అవకాశముందని సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**క్రిష్ణా జలాల వాటాలో తెలంగాణకు అన్యాయం చేసిన కేసీఆర్**

క్రిష్ణా జలాల వాటాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. నాటి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను రాకుండా అడ్డుకున్న నెంబర్ వన్ ద్రోహి కేసీఆర్ అని ఫైర్ అయ్యారు. 'ఉమ్మడి ఏపీలో క్రిష్ణా నికర జలాల వాటా 1005 టీఎంసీలు. తెలంగాణకు 575 టీఎంసీలు. ఏపీ, తెలంగాణకు సంబంధించి 2015లో జూన్ 18, 19 తేదీల్లో నీటి పంపకాలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసినప్పుడు కూడా కేసీఆర్ నీటి పంపకాలపై నోరు మెదపలేదు. నాటి ఏపీ సీఎం చంద్రబాబు ఇచ్చిన డబ్బుల మూటకు ఆశపడి 299 టీఎంసీల నీటికే అంగీకరిస్తూ సంతకం చేసి తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టిన దుర్మార్గుడు కేసీఆర్. 2015లో క్రిష్ణా జలాల వివాదంపై సుప్రీంకోర్టులో కేసు వేసిన కేసీఆర్.. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ ఏటా ఒకసారి కేంద్రానికి లేఖ రాయడం కేసీఆర్ కు పరిపాటిగా మారింది. బట్టేబాజ్ బుద్దులు. మోదీ ప్రభుత్వం జవాబుదారీ ప్రభుత్వం. సీఎం లేఖలకు ఎప్పటికప్పుడు రిప్లై ఇచ్చినా ప్రజలకు ఆ విషయాన్ని దాచి 9 ఏళ్లుగా ప్రజలను మోసం చేసిన నీచుడు కేసీఆర్. కేసీఆర్ చేస్తున్న బదనాంను వివరిస్తూ మేం లేఖ రాస్తే... 2020 అక్టోబర్ 6న కేంద్రం ఏర్పాటు చేసిన 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తే... సీఎం కేసీఆర్ హాజరు కాలేదు. ఎందుకంటే పక్క రాష్ట్రం నీటి ప్రాజెక్టుల టెండర్లు వేస్తున్నందున... అది పూర్తయితేనే డబ్బులు ముడతాయనే భావనతో ఆ సమావేశానికి హాజరు కాలేదు. ఏపీ, తెలంగాణ కాంట్రాక్టర్ ఒక్కరే. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నందున ట్రిబ్యునల్ ఏర్పాటు సాధ్యం కాదని.. వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెబితే అంగీకరించిన కేసీఆర్.. బయటకొచ్చిన తరువాత ఏడాదిన్నరపాటు జాప్యం చేసిన మూర్ఖుడు. మేం పదేపదే కేసీఆర్ తీరును ఎండగడుతుంటే ప్రజలకు వాస్తవాలు అర్ధమైందని తెలిసి.. ఏడాది కింద పిటిషన్ ను ఉపసంహరించుకున్నది నిజం కాదా? ఆ తరువాత కేంద్రం న్యాయశాఖ అభిప్రాయం మేరకు ట్రిబ్యునల్ కు విధివిధానాలు ఖరారు చేస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదించింది. కేసీఆర్ 9 ఏళ్లుగా నాన్చడంవల్ల, ఏపీతో కుమ్మక్కు కావడంవల్లే ట్రిబ్యునల్ ఏర్పాటులో జాప్యమైంది. కేసీఆర్ తీరువల్ల దక్షిణ తెలంగాణ ఎడారిగా ప్రమాదం ఏర్పడింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కనబడక నెలరోజులాయే. మా గురువుగారిని మీరు ఏం చేశారు? ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ గొప్ప నిర్ణయం తీసుకున్నాక కూడా కేసీఆర్ బయటకు ఎందుకు రాలేదు? పీఎంకు థ్యాంక్స్ చెప్పలేదు? కేసీఆర్ యాడున్నడో.. ఏం చేస్తున్నడో కనీసం ఆయన బాతు చానల్ అయినా ఎందుకు చూపించడం లేదు? కేసీఆర్ కు ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయడం ఇష్టం లేదా? దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం కావడం నచ్చడం లేదా? అక్కడి ప్రజలు వలసలు పోవాలని కోరుకుంటున్నారా? గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసినా, పసుపు బోర్డు వేసినా కేసీఆర్ ఎందుకు స్పందించలేదా? పసుపు రైతులు బాగుపడటం మీకు ఇష్టం లేదా? గిరిజన వర్శిటీ రావడం నచ్చలేదా? ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకుని అధికారంలోకి రావాలన్నదే కేసీఆర్ లక్ష్యంగా ఉంది..' అంటూ బండి సంజయ్ ఫైర్అయ్యారు.

**సడ్డకుడి కొడుకు సంతోష్‌రావును ఎందుకు వెళ్లగొట్టావ్..**

'కేసీఆర్ కు మందు గోళీలు ఇచ్చే సడ్డకుడి కొడుకును ఇంట్లో నుంచి బయటకు ఎందుకు వెళ్లగొట్టాడో చెప్పాలి? కేసీఆర్ కొడుకు అజయ్ రావును ముఖ్యమంత్రి చేస్తానని మోదీకి చెప్పింది నిజం కాదా? దమ్ముంటే కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడాలి. నేను సవాల్ చేస్తున్నా... కేసీఆర్ కొడుకుకు కండకావరం తలకెక్కింది. బిడ్డా.. నీ అర్హత సీఎం కొడుకు మాత్రమే. ఆయన లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకుని జీవితం నీది. వేల కోట్లు ఎట్లా సంపాదించినవ్. ప్రజల సొమ్మును దోచుకున్నది నిజం కాదా? లక్షలు, కోట్ల ఆశచూపి బీజేపీ నేతలను బీఆర్ఎస్ లోకి లాక్కోవాలని చూస్తున్నారు. థూ... ధైర్యంగా కొట్లాడే దమ్ములేని బతుకు మీది. పొరపాటున కేసీఆర్ మళ్లీ అధికారంలోకొస్తే... తెలంగాణ పరిస్థితి శ్రీలంక మాదిరిగా మారుతుంది. ఆ పరిస్థితి రాకూడదంటే బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని కోరుతున్నా. ఢిల్లీ గులాంలు మాకొద్దని చెబుతున్న కేసీఆర్... ఆ కుటుంబానికి తెలంగాణ ప్రజలు గులాం కావాల్నా? గతంలో గుజరాత్ బిడ్డకే వంగి వంగి పాదాభివందనం చేసిన సంగతి మర్చిపోయినవా?' అంటూ సంజయ్‌ప్రశ్నించారు.

# ప్రజా సంక్షేమానికే ఫస్ట్ ప్రియారిటీ

- **శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ఫుల్ సపోర్ట్**
- **రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ**
- **మేడిపల్లిలో రాచకొండ కమిషనరేట్ బిల్డింగ్‌కు శంకుస్థాపన**



**విశాలభారతి, హైదరాబాద్ :** ప్రజా సంక్షేమం కోసం ఫస్ట్ ప్రియారిటీ ఇస్తూ.. తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతోందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. గురువారం మేడిపల్లిలోని రాచకొండ కమిషనర్ నూతన భవన నిర్మాణ సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమూద్‌అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాంతి భద్రత విషయంలో ఎన్నో సందేహాలు ఉండేవని, సీఎం కేసీఆర్ దార్శనికత వల్ల, వారు తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ దేశంలోనే విస్తీర్ణపరంగా అతిపెద్ద కమిషనరేట్ అని, నగర పరిధినే కాక ఇతర సమీప జిల్లాలను కూడా కలుపుకొని పనిచేస్తూ జంట నగరాల శాంతిభద్రతల పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసు శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అధిక బడ్జెట్ కేటాయించడం నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం లాంటి చేతుల ద్వారా శాంతిభద్రతల వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. సీసీటీవీలో కెమెరాల సంఖ్యలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని పోలీస్ పెట్రోలింగ్ కోసం ఇన్నోవాలను ఇచ్చిన ప్రథమ రాష్ట్రం తెలంగాణ అని హోమ్ మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పోలీస్ శాఖకు అన్నివేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అవసరమైన అన్ని రకాల తోడ్పాటును అందిస్తామని హోంమంత్రి పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ యొక్క నూతన భవన సముదాయ నిర్మాణాన్ని తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేడిపల్లిలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాచకొండ పరిధిలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, నగరం విస్తరిస్తోందని తద్వారా నేరాలు కూడా పెరిగే అవకాశం ఉందని కానీ రాచకొండ పోలీసుల సమర్థవంతమైన పనితీరు, కృషి వల్ల నేరాలు జరగకుండా ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ దేవేంద్ర సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ.. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడానికి తోడ్పడేలా కేటాయించిన స్థలంలో సువిశాల ప్రాంగణంలో నూతన కమిషనరేట్ భవన సముదాయ నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న వివిధ రకాల పోలీసు విభాగాల అధికారులు, సిబ్బందికి సంబంధించిన భవనాలు అన్ని ఈ ప్రాంగణంలో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి నేరశాతం తగ్గించడానికి మహిళల పట్ల నేరాలను హింసను తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం శాంతి భద్రత పరిరక్షణ కోసం రాచకొండ కమిషనర్ ఎల్లవేళలా పాటుపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అభిషేక్ మహంతి, జానకి, సాయి శ్రీ, అనురాధ, గిరిధర్, మురళీధర్, శ్రీబాలా, అడిషనల్ డీసీపీ లు, జవహర్ నగర్ మేయర్ కావ్య , పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి, పీర్జాదీగూడ డిప్యూటీ మేయర్ శివ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ లు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టడంలో కల్వకుంట్ల కుటుంబం దిట్ట

- **సీఎం కుటుంబానికి అధికారం తలకెక్కింది**
- **కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి 10 ఎకరాలు ఇచ్చారు**
- **కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్‌పై.. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అద్దాల మేడలో కూర్చుని రాళ్లు విసిరితే.. మీ అద్దాలే పగులుతాయని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. సీఎం కుటుంబానికి అధికారం తలకెక్కిందని మండిపడ్డారు. మోదీ వచ్చి ఇక్కడ చేసేదేంటని అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుంటారే తప్ప.. ప్రజలకు మంచి చేద్దామని లేదని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి.. సీఎం 10 ఎకరాల స్థలం ఇచ్చారని.. బీఆర్ఎస్ కార్యాలయానికి 11 ఎకరాల స్థలం కేటాయించుకున్నారని ఆరోపించారు. ఎకరం రూ.100 కోట్లు విలువ చేసే భూమిని ఉచితంగా తీసుకున్నారని మండిపడ్డారు. పేదలకు, జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వలేదని.. కానీ పార్టీ కార్యాలయాలకు మాత్రం రూ.కోట్ల విలువైన భూములు ఇచ్చుకున్నారని కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీకి స్థలం కేటాయించకుండా తాత్సారం చేస్తూ.. గిరిజనుల పొట్ట కొడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. గిరిజన విశ్వవిద్యాలయానికి స్థలం ఇవ్వకపోయినా త్వరగా పూర్తి చేయాలని కేంద్రం ఆలోచిస్తుందన్నారు. అబద్ధాలు ఆడటం.. ప్రజలను మభ్యపెట్టడంలో కల్వకుంట్ల కుటుంబం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుందని విమర్శించారు. కృష్ణా నదీ జలాలు, పసుపు బోర్డు, ట్రైబల్ యూనివర్సిటీపై ఒకే రోజు కేబినెట్‌లో ఆమోదం పొందడం సంతోషకరమని కిషన్‌రెడ్డి తెలిపారు.

"కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సీఎం 10 ఎకరాల స్థలం ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యాలయానికి 11 ఎకరాల స్థలం కేటాయించుకున్నారు. ఎకరం రూ.100 కోట్లు విలువ చేసే భూమి ఉచితంగా తీసుకున్నారు. భూములు.. పేదలకు ఇవ్వలేదు, జర్నలిస్టులకు ఇవ్వలేదు. పార్టీ కార్యాలయాలకు మాత్రం రూ.కోట్ల విలువైన భూములు ఇచ్చుకున్నారు." కిషన్‌రెడ్డి, కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

మరోవైపు తెలంగాణలో చాలా ఏళ్ల తర్వాత.. రేపు బీజేపీ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రారంభించే ఈ కౌన్సిల్ సమావేశానికి.. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 1,000 మంది ముఖ్య నాయకులు వస్తున్నారని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలు, చర్చలు, అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణ రూపొందించుకుని ముందుకు వెలుతామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా బీజేపీ నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 10న ఆదిలాబాద్, 27న కుత్బుల్లాపూర్ లేదా రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ నెల 20, 21 తేదీల్లో తెలంగాణలో పర్యటిస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రధాని మోదీ కూడా వస్తారని వివరించారు.

# ఆ రాష్ట్రానికి ఒక నీతి మా రాష్ట్రానికి ఒక నీతా..

- **బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీగా ఎన్నికైతే తప్పా**
- **బీఆర్ఎస్ ఏమైనా నిషేధిత పార్టీనా**
- **బీజేపీ గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుంది**
- **కేంద్రంపై మంత్రి హరీశ్ రావు ఫైర్**



**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీగా ఎన్నికైతే తప్పా.. బీఆర్ఎస్ ఏమైనా నిషేధిత పార్టీనా అంటూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీజేపీ గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుందని.. వారికి ఎలాగైనా తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి తెలిపారు. మెదక్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహాన్ని మంత్రి సత్యవతి రాథోడ్తో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎరుకల సాధికారత పథకాన్ని ప్రారంభించారు. మూడు పద్ధతుల్లో ఎరుకల కులాలకు సహాయం చేస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ప్రాథమికంగా ప్రభుత్వ భూములు ఇచ్చి.. ఆర్థిక సాయం అందించి సొసైటీలుగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. వారు పెంచిన పందులను హైదరాబాద్ తరలించడానికి వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మెదక్ నుంచే ఇతర ప్రాంతాలకు ఎక్స్‌పోర్టు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కుల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.ఎరుకుల జాతికి చెందిన వ్యక్తికి నామినేటెడ్ ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే గవర్నర్ దానిని తిరస్కరించారని గుర్తు చేశారు. ఈ గవర్నర్లను అడ్డుపెట్టుకొని బీజేపీ శకుని రాజకీయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ వాళ్లకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని.. ఆ రాష్ట్రానికి ఒక నీతి.. తెలంగాణకు ఒక నీతా అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ కులాల వారికి విద్య, వైద్యంలో 10 శాతం రిజర్వేషన్ వల్లే ఇంజినీరింగ్ వైద్య కళాశాలలో రాణిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి 6 నుంచి 10 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్లే ఉన్నత చదువుల్లో ఆ కులాల వారు రాణిస్తున్నారని అన్నారు. పిల్లల చదువులు, జీవితాలతో కూడా బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు.




## సీఐటీయూ ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు కొనసాగుతున్న దీక్ష

**మఠంపల్లి, విశాల భారతి :** మఠంపల్లి మండలం కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మెలో భాగంగా మధ్యాహ్నం భోజనం కార్మికులు , ఎనిమిదో రోజు సమ్మె కొనసాగుతున్నది ఆ సందర్భంగా జిల్లా సిఐటియు కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా మాట్లాడుతూ కోడిగుడ్లు, కందిపప్పు, ప్రభుత్వం సహాయం చేయాలి గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి మధ్యాహ్నం కార్మికుల కష్టంనేటికి 22 సంవత్సరాలు అయినా పర్మినెంట్ చేయలేదు కావున 22 సంవత్సరాలు చేస్తున్న వారని రెగ్యులర్ చేయాలి వాళ్లకు డ్రస్ కోడ్ ఒకటి ఇవ్వాలి గతములో 1000 రూపాయలు ఇచ్చినప్పటినుంచి ఏప్రిల్ నెలనుంచి సగం జీతం కట్టిస్తున్నారు అది రెగ్యులర్గా కట్ కాకుండా పూర్తిగా ఇవ్వాలని వాళ్లకి నెలవారీ వేతనం 26000 ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేస్తున్నారు తెలియజేశారు అధ్యక్షులు కార్యదర్శులు శాంతకుమారి ధనమ్మ లచ్చిరాం గోవిందమ్మ లీల పద్మ రాధా నాగమణి రాజలక్ష్మి సామ్య పాల్గొన్నారు.



## ముదిరాజ్ లను మోసం చేసిన కేసీఆర్

- రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గుణపాఠం తప్పదు
- ముదిరాజులకు టికెట్లు ఇచ్చే పార్టీలకే మద్దతు
- రాజ్యాధికారం కోసం ముదిరాజులు ఏకం కావాలి
- మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్నన్ డాక్టర్ బిక్షపతి
- పాలకుర్తిలో సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను సీఎం కేసీఆర్ నమ్మించి మోసం చేశాడని ముదిరాజ్ సంగం రాష్ట్ర నాయకులు మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్నన్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ఆరోపించారు. ఈనెల 8న హైదరాబాదులో జరిగే ముదిరాజ్ సింహ గర్జన పోస్టర్ ను ముదిరాజ్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ల సదానందం ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు చింతల యాదయ్య లతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ" రాష్ట్రంలో 62 లక్షల మంది జనాభా కలిగిన ముదిరాజులకు ఎక్కడ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని విమర్శించారు. ముదిరాజులను మోసం చేసిన బిఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను లొంగదీసుకుని మోసం చేస్తుందని విమర్శించారు. తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో ముదిరాజుల త్యాగం మరువలేనిదన్నారు రాజ్యాధికారం కోసం ముదిరాజులు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు త్వరలో పాలకుర్తిలో ముదిరాజ్ మహాసభను నిర్వహిస్తామని తెలిపారు పాలకుర్తి కంచు కోటను బద్దలు కొట్టేందుకు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బహుజనులను ఏకం చేసి చట్టసభల్లో అడుగు పెడతామని స్పష్టం చేశారు పాలకుర్తిలో ఒకే సామాజిక వర్గం రాజ్యమేలుతుందని రాజ్యాధికారాన్ని ముదిరాజులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజులను గుర్తించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చే పార్టీలకే ముదిరాజులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి జనగామ నియోజకవర్గాల్లో ముదిరాజులు పోటీ చేసి విజయం సాధిస్తామని తెలిపారు ఈనెల 8న హైదరాబాదులో జరిగే ముదిరాజ్ సింహ గర్జనకు ఈటెల రాజేందర్ బండ ప్రకాష్ కాసాని జ్ఞానేశ్వర్లు హాజరవుతున్నారని తెలిపారు ముదిరాజ్ సింహ గర్జనను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి ప్రజలు కుటుంబ సమేతంగా తరలి రావాలని పిలుపునిచ్చారు ముదిరాజ్ సింహ గర్జన తో రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజుల సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ ఓయూ నాయకులు ఎం సురేష్ మండల నాయకులు మామిండ్ల రమేష్ రాజా దాసరి మధు దుంపల సంపత్ జీడి సోమయ్య మామిండ్ల యాకయ్య రావిళ్ళ శోభన్ రేగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి

**కోదాడ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. చిలుకూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆరు గ్యారెంటీలపై గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని అన్నారు. అధికారంలోకి రాగానే మొట్టమొదట ఆరు గారెంటీల ఫైల్ పై సంతకాలు చేసి అమలు చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని రేపు జరగబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బీఆర్ఎస్ పార్టీని గద్దె దించుతారని అన్నారు. అనంతరం కోదాడ పట్టణంలోని 19 వ వార్డులో ఎంపీ ఉత్తమకుమార్ రెడ్డి నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మండలంలో బతుకమ్మ చీరలు పంపిణీ



**తొర్రూరు, విశాల భారతి:** తెలంగాణలో అతిపెద్ద పండుగఐన బతుకమ్మను గొప్పగా, సంతోషంగా జరుపుకుంటూ కేసీఆర్ చీరలను తొర్రూరు మండలంలోని కంటాయపాలెం గ్రామంలో పంపిణీ చేయనైనది, భారత దేశం గొప్ప లౌకిక దేశం , ప్రత్యేకించి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అన్ని కులాలను మతాలను వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ అద్భుతమైన పరిపాలన అందిస్తున్న నాయకున్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరికీ ఉందని తెలిపారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ పాల్ రెడ్డి, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోసంగి భాస్కర, మండల నాయకులు మొగిలి మల్లేష్, ఉప సర్పంచ్ రామ్మూర్తి, గ్రామ ఇన్చార్జ్ నకరకంటి కొమురయ్య, కృష్ణమూర్తి వార్డు సభ్యులు పల్లె యాకయ్య పంచాయతీ సెక్రటరీ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్యే

- అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎజెండా
- గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన
- బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చిట్యల విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం లో గురువారం నాడు పలు గ్రామాలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేశారు. మండలంలోని చిట్యాల, వనిపాకల, తాళ్ల వెల్లంల, చిన్నకాపర్తి, పేరేపల్లి, గుండ్రాంపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో 1కోటి 40 లక్షల రూపాయల తో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రారంభించారు. అనంతరం వెంకటాపురంలో హెల్త్ సబ్ సెంటర్, పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాళ్ల వెల్లంల గ్రామంలో 2 కోట్ల రూపాయలతో తాళ్ల వెల్లంల నుండి ఊకొండి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు గ్రామాలలో సిసి డ్రైనేజీ, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పేరేపల్లి గ్రామంలో సైమెడ్ కంపెనీవారు నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందు కెసిఆర్ కిట్టు ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులకు మూడు గంటలు కరెంటు చాలంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రోజులు వస్తాయని ముఖ్యమంత్రి పీఠం కోసం పోటీ పడుతున్న కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు విడ్డూరంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అఖండ విజయం సాధిస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిచి నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, సర్పంచులు బోయపల్లి వాణి శ్రీనివాస్, రత్నం పుష్ప నరసింహ, మేడి లింగమ్మ నర్సింహ, మర్రి జలంధర్ రెడ్డి, వీసం బాబు, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, అంజమ్మ స్వామి, కో ఆప్షన్ మెంబర్ మోసిన్, పిఎసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షపతి, మాజీ సర్పంచ్ జనగాం నరసింహ, కల్లూరి మల్లారెడ్డి పొన్నం లక్ష్మయ్య జిట్ట చంద్రకాంత్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అధికారులు, వైద్యాధికారులు, కౌన్సిలర్లు, సభ్యులు, సైమెడ్ కంపెనీ ప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.







## బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రేగా కనుసన్నల్లోనే నడుస్తున్న పథకాలు
- దళిత బందు ధన బంధుగా మారింది
- గృహలక్ష్మి పథకంలో అవకతవకలు
- అక్టోబర్ 9న మండల కార్యాలయాల ముందు ధర్నాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**మణుగూరు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపట్టే సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్నాయని, దళిత బంధు బిఆర్ఎస్ నాయకులకు ధన బంధుగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం సిపిఎం కార్యాలయంలో నిమ్మల వెంకన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేసాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొని మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక డిమాండ్ చేశారు. విరుద్ధంగా స్థానిక శాసనసభ్యుల కనుసన్నల్లో లబ్ధిదారుల ఎంపిక చేయడం వలన అవినీతికి దారితీస్తుందన్నారు, దళిత బంధు లబ్ధిదారులకు పథకం అందక ముందే రెండు నుంచి మూడు లక్షల వరకు బిఆర్ఎస్ నాయకులు వసూలు చేస్తున్నారని అన్నారు. దళిత బంధు ధన బందుగా మారిందని అన్నారు గృహలక్ష్మి పథకం అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలన్నారు. బిఆర్ఎస్ నాయకులకు జై కోట్టే వారికి ఇవ్వడం సరికాదన్నారు గృహలక్ష్మి పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాలలో పేదవారందరికీ గృహలక్ష్మి వర్తింపజేయలన్నారు జిల్లాలో అన్ని మండలాలలో గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో మూలుగుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కొరత వల్ల వైద్య సేవలు ప్రజలకు అందడం లేదన్నారు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం లోపం వలన విష జ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వలన డెంగ్యూ జ్వరాలతో ప్రజలు మృత్యువాత గురవుతున్నారని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు మురుగును తొలగించి బ్లీచింగ్ చేయాలన్నారు డెంగ్యూ, మలేరియా అధికంగా ఉన్న గ్రామాలలో ఫాగింగ్ నిర్వహించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు జిల్లా యంత్రాంగం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి రాపిడి బ్లడ్ సర్వే నిర్వహించాలన్నారు అక్టోబర్ 9న దళిత బంధు గృహలక్ష్మి అర్హులైన వారందరికీ ఇవ్వాలని, విష జ్వరాల అరికట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాయకులు కొడిశాల రాములు, పాయం నరసింహారావు, గంప గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ హయాంలోని అభివృద్ధి

ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్

**గరిడేపల్లి, విశాల భారతి:** కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని యం.పి.పి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని పరెడ్డిగూడెం గ్రామం లో క్రీడా సామాగ్రి, చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాత అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతుందని, తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని, వరి పంటలో దేశంలో రెండో స్థానానికి చేరుకున్నామని, రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలని ఏర్పాటుచేసి క్రీడా సామాగ్రిని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు బతుకమ్మ చీరలు ఇస్తున్నామని తెలిపారు. పి ఏ సి ఎస్ ఛైర్మెన్ వీరం రెడ్డి శంబి రెడ్డి సర్పంచ్ లక్ష్మి శంబి రెడ్డి శ్రీలత రెడ్డి రేణుక రామకృష్ణ ప్రభాకర్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు గ్రంథాలయ సేవలు

- గుట్ట మల్లారం గ్రామంలో రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ముత్యాలమ్మ నగర్ లో లైబ్రరీ బిల్డింగ్ ను ప్రారంభించిన 'రేగా'



**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం గ్రామంలో సుమారు 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న టి డబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్యఅతిథి హాజరై పనులకు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా ముత్యాలమ్మ నగర్ గ్రామంలో సుమారు కోటి రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన లైబ్రరీ బిల్డింగ్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ గ్రంథాలయ శాఖలో భారీ సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన అన్నారు , గ్రంథాలయ శాఖ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు.

## గౌడ కులస్తుల అభ్యున్నతి సీఎం కేసీఆర్ తోనే సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్



**తుంగతుర్తి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ నేనని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులంలో పుట్టి గీతా పని చేసే వారికి 50సంవత్సరాలకే పింఛన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గౌడ కులస్తుల ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. ప్రతి మండలంలో గౌడ కులస్తులకు ప్రత్యేకంగా కోటి రూపాయలతో గౌడ సంఘ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గీత కార్మికునికి పని ముట్ల కోసం పదివేల రూపాయలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గౌడ సంఘ భవన నిర్మాణం కోసం అదనంగా 10లక్షల రూపాయలు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ ని ఎమ్మెల్యే కోరగా తక్షణమే ఆమోదం తెలిపారు. మొదటి చక్రవర్తుల మీద పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గా చెప్పుకోవచ్చు.376 సంవత్సరాల చరిత్ర కలిగిన, పోరాట ప్రతిమ ఉన్న నాయకునిగా సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అనంతరం గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర పెద్దదని, కావాలని కొంతమంది అనగదొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణలో గీతా కార్మికుల సమస్యలను ఎల్లవేళలా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘం అభ్యున్నతి ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యమని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రావడానికి, తుంగతుర్తిలో ఎమ్మెల్యేగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ కోతి. కిషోర్ గౌడ్, జడ్పీ చైర్మన్ దీపిక యుగంధర్ రావు, వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్ , రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అధ్యక్షుడు భూరా వెంకటేశం గౌడ్, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిల్ గౌడ, గౌడ సంఘ జిల్లా నాయకులు పులుసు వెంకన్న గౌడ్ వెంకట నారాయణ గౌడ్ మండల గౌడ సంఘ నాయకులు గుండ గాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య గుండగాని శ్రీను గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ గోపగాని శ్రీను అంజయ్య, సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, యాదగిరి గౌడ్, తునికి లక్ష్మి తదితర, నాయకులు పాల్గొన్నారు.



## నాగయ్య కు కేయూ డాక్టరేట్

**తొర్రూరు, విశాల భారతి:** తొర్రూరు మండల చెర్లపాలెం వాసి, తెలుగు పరిశోధకుడు ధర్మారపు నాగయ్య డాక్టరేట్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పట్టా సాధించాడు. ఈ మేరకు గురువారం నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. నాగయ్య తెలుగులోని 'శిరంశెట్టి కాంతారావు రచనలుసమగ్ర పరిశీలన' అనే అంశంపై ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ సాధించిన నాగయ్యను తెలుగు శాఖ అధ్యక్షులు, డీన్ ఆర్ట్స్ ఫ్యాకల్టీ ఆచార్యులు బన్న ఐలయ్య గారు యూనివర్సిటీ అధికారులు పరిశోధక మిత్రులతో పాటు పలువురు అభినందించారు.

# ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీపీఎం రెడీ

- రాష్ట్ర కార్యవర్గ దర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



**నల్గొండ, విశాల భారతి :** రాబోయే ఎన్నికలలో సీపీఎంపార్టీ అన్ని నియోజకవర్గాలలో పోటీకి సిద్ధమని, కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సీపీఎం నల్లగొండ నియోజకవర్గస్థాయి సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై రంగారెడ్డి మాట్లాడుతూ 9 ఏండ్ల బిజెపి పాలనలో దేశం అధోగతి పాలయిందని అన్నారు దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో మత ఉన్మాదపు చర్యలకు పాల్పడ్డారని దేశాన్ని ఆదాని అంబానీ లాంటివి పెట్టుబడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలని ధారాధత్వం చేశారని అన్నారు. కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను కాల రాశారని అన్నారు ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం తుడిచి పెట్టేసిందని అన్నారు. భారతదేశంలో పత్రిక మీడియా స్వేచ్ఛలను హరించి వేసిందని అక్రమ దాడులు కొనసాగిస్తూ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ జర్నలిస్టులను జైలుకు పంపడం ఏమిటని ప్రశ్నించారు వామపక్ష భావజాలం ఉన్న నాయకుల ఇండ్లపై దాడులు చేస్తూ భయపతాన్ని సృష్టిస్తుందని అన్నారు. సనాతన ధర్మం పేరా ప్రజలను అణిచి వేయడానికి ఉపయోగపడే చర్యలకు పూనుకుంటుందని అన్నారు ప్రజలు రాబోయే ఎన్నికలలో బిజెపి మతోన్మాద పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరాశ చూపిందని, ఉద్యోగ నియామకాలలో అసంబద్ధమైన నిర్ణయాల వలన యువత అయోమయానికి గురయ్యారని టీఎస్పీఎస్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి నిధులు కేటాయించకపోవడం దానిని పూర్తి చేయకపోవడం నిర్లక్ష్యానికి మూలమని తెలిపారు ప్రజల చేతుల్లో ఉన్న భూములను పట్టాలివ్వకుండా ధరణి పేరా తొక్కి పెడుతున్నారని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసన్ పట్టణ కార్యదర్శి ఎం డి సలీం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణ రెడ్డి దండంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ మండల కార్యదర్శిలు నలుపరాజు సైదులు మన్నెం బిక్షం కందుల సైదులు శ్రీకర్ జిల్లా అంజయ్య కొండ వెంకన్న దొండ కృష్ణారెడ్డి దండంపల్లి సరోజ బొల్లోజు భారత కానుగు లింగస్వామి యాదయ్య గాదె నరసింహ బొల్లు రవీందర్ కుమార్ అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## భీమ్‌గల్ మున్సిపల్ లో బతుకమ్మ చీరలు, కుట్టు మిషిన్ల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మున్సిపల్ లో వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళలకు బతుకమ్మ చీరలు, మైనార్టీలకు మంజూరైన కుట్టు మిషిన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రభుత్వం మైనార్టీలకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసిఆర్ కు, మంత్రి ప్రశాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్,వైస్ చైర్మన్ గున్నాల భాగత్. పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, కౌన్సిలర్ సతీష్ గౌడ్, ధారావత్ లింగయ్య, బోదిరె నర్సయ్య, షమీన్ బేగం,కైరునిస బేగం,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 20, 27, 547 మంది ఓటర్లు

- తుది జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం

**నిజామాబాద్, విశాల భారతి:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలోని తొమ్మిది నియోజకవర్గాలు కలుపుకొని మొత్తం 20, 27, 547 మంది ఓటర్లున్నట్టు తుది జాబితాలో వెల్లడించారు. ఇందులో అత్యధికంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఓటర్లు నమోదయ్యారు. అర్బన్‌లో 2, 86, 766 మంది ఓటర్లుండగా.. ఇందులో మహిళా ఓటర్లు, 1, 47, 571 మంది, పురుష ఓటర్లు 1, 39,163 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం థర్డ్ జెండర్‌లు 96 మంది ఓటర్లుగా నమోదు చేసుకోగా, ఇందులో అర్బన్ నుంచే అత్యధికంగా 32 మంది ఓటర్లుగా వీరు నమోదు చేసుకున్నారు. ఇక ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గంలో తక్కువగా ఓటర్లున్న నియోజకవర్గంగా బాన్సువాడ ఉంది. బాన్సువాడలో మొత్తం ఓటర్లు 1, 92, 841 మంది ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు 1, 00, 608 మంది ఉండగా, పురుష ఓటర్లు 92, 225 మంది ఉన్నారు. పలు దఫాలుగా ఓటర్ల నమోదు ప్రక్రియను పొడిగిస్తూ వచ్చిన ఎన్నికల సంఘం.. ఇక ఈ నెల 6 తర్వాత ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వెలువడే అవకాశాలున్న నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించేసింది. బోగస్ ఓట్లు నమోదయ్యాయని ఫిర్యాదులు రావడంతో జిల్లాకు ప్రత్యేక అధికారిగా వచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ క్రిష్టినా దీనిపై ప్రత్యేకంగా నజర్ పెట్టారు. బోధన్, అర్బన్‌లలో చాలా బోగస్ ఓట్లు తీసేశారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.



## నిరుద్యోగులకు న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ఆమనగల్లు, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైపోయిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్ అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ రెండోసారి రద్దు చేయడంతో లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని దీనికి నిరసనగా ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి కోకాపేట్ ప్రభుత్వ భూములు అమ్మడంలో ఉన్న శ్రద్ధ వైన్స్ టెండర్లపై ఉన్న శ్రద్ధ గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంలో లేదన్నారు. అదేవిధంగా టిఎస్ పి ఎస్ సి పేపర్ లీకేజీ ఘటనలోని నిందితులను అరెస్ట్ చేసి చైర్మన్ సెక్రటరీలను పదవుల నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, కొత్త సురేష్, మొక్తల సాయి, తరుణ్ నాయక్, మల్లేష్, సుమన్ నాయక్, రాముల సాయి, శివ ముదిరాజ్, బద్రు నాయక్, సునీల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్ రావు ధర్పల్లి పర్యటనకు సర్వం సిద్ధం

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్ దగ్గర వంద పడకల ఆసుపత్రికి శిలాఫలకం శంకుస్థాపన కోసమై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యటనలో భాగంగా ఆసుపత్రి స్థలం, సభా ప్రాంగణన్ని పరిశీలించిన ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్, ఆయనతో పాటు డి.యం.హెచ్.ఓ. డాక్టర్ సుదర్శనం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం మంత్రి హరీష్‌రావు ధర్పల్లి మండల కేంద్రానికి రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని అందులో భాగంగా వంద పడకల ఆసుపత్రి శిలాఫలకం, సెంట్రల్ లైటింగ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి,సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సూపర్డెంట్ డాక్టర్ శివ శంకర్, డాక్టర్ రఘువీర్ గౌడ్, డాక్టర్ శశిధర్, ఎంపీడీవో లక్ష్మణ్,సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, రాజ్ పాల్, అర్గుల రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి,సురేందర్ గౌడ్, గోలం గంగా దాస్, బి.ఎన్. రెడ్డి, నజీర్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో పార్టీ బలోపేతానికి సుంకిరెడ్డి ప్రాధాన్యత

- కష్టపడ్డ నేతకి టికెట్ కేటాయించాలి
- కాంగ్రెస్ నాయకుల సమావేశం

**ఆమనగల్లు, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ జెండా మోయని.. పార్టీ బలోపేతానికి కృషి చేయని నాయకులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే తామందరం వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. తమపై కేసులు పెట్టిన అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ ప్రస్తుతం ఆయన స్వలాభం కోసం పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటే టికెట్టు ఇచ్చేస్తారా..? అని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రశ్నించారు. పార్టీకి కష్టపడే నాయకుల, కార్యకర్తల ఆత్మస్తైర్యం దెబ్బతినేలా కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలిచే సీటును కోల్పోయే నిర్ణయం తీసుకోవద్దని పలువురు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ఆదుకున్న పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులను గుర్తించి సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. గ్రామస్థాయిలో క్యాడర్ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసి పూర్తి వైభవం తెచ్చిన నాయకుడికి టికెట్టు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు, యంపిటిసిలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల ఎన్ ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, బిసి సెల్ నాయకులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## గంగ పుత్ర, ముదిరాజ్ ల జీవనోపాధికి ప్రభుత్వం చేయూత



**బెల్లంపల్లి, విశాల భారతి:** చెరువుల పై ఆధారపడి ఉన్న గంగ పుత్ర, ముదిరాజ్ ల జీవనోపాధికి ప్రభుత్వం చేయూతనిస్తుందని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎంఎల్ఏ బాల్క సుమన్ అన్నారు. గురువారం శాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్, చైర్ పర్సన్ జంగం కళ, బీఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్యలతో కలిసి స్థానిక క్యాతన్ పల్లి చెరువులో చేప పిల్లలను విడిచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడో విడతలో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల చేప పిల్లలను నియోజకవర్గం లోని చెరువుల్లో విడిచిపెట్టినట్లు తెలిపారు. మొత్తం ఏడు విడతల్లో ఇప్పటి వరకు సుమారు 2 కోట్ల చేప పిల్లలను ఒదిలినట్లు తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధితో పాటు మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉందని తెలిపారు. చేపల ఎగుమతి చేసే స్థాయికి గంగ పుత్ర, ముదిరాజ్ లు ఎదిగినట్లు తెలిపారు.

**ఆలయాల మరమ్మతులు**

క్యాతన్ పల్లి వద్ద నున్న హనుమాన్ ఆలయానికి, పదో వార్డ్ లో ఉన్న పోచమ్మ ఆలయాలకు మరమ్మత్తులు చేయాలని ఏడొ వార్డు కౌన్సిలర్ పొలం సత్యం, పదో వార్డు కౌన్సి లర్ పనసా రాజయ్యలు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలో మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.




## సర్వేల ఆధారంగా గెలిచే అభ్యర్ధిని ప్రకటించాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో కొత్త పేర్లు వినిపిస్తున్న నేపథ్యంలో గురువారము ఆమనగల్లు కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. అనంతరం మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గెలిచే సీటును కోల్పోయే నిర్ణయం తీసుకోవద్దని అధిష్టానానికి సూచించారు. సర్వేల ఆధారంగా గెలిచే అభ్యర్థిని ప్రకటించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులను బలవంతంగా కాంగ్రెస్లోకి లాగి టికెట్ ఇస్తామనడం కాంగ్రెస్ నాయకులు ఆత్మస్థైర్యం దెబ్బతింటుందన్నారు. అధిష్టానము ఆలోచించి గెలుపు గుర్రానికే టికెట్ కేటాయించాలని కార్యకర్తలు అందరూ ముక్త కంఠంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,ఉపసర్పంచులు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కండక్టర్ల పిల్లలు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

- కానిస్టేబుల్ ఎంపికలో మెరిసిన గౌడ కుల ఆణిముత్యాలు





**సైదాపూర్, విశాల భారతి :** బుధవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిది పల్లికి చెందిన ముగ్గురు ఆర్టీసీ కండక్టర్ల పిల్లలు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైనట్లు గ్రామ సర్పంచ్ పైడుమల్ల సుశీల తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సురేష్ గౌడ్ తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన దొనికెన సాయి కృష్ణ, దొనికెన అక్షర, దొనికెన ప్రత్యూషలు ఆర్టీసీ కండక్టర్ల కుటుంబాల నుంచి ఎంపిక కావడం విశేషం. వీరిని గౌడ కులస్తులు శాలువాతో సత్కరించారు.



## కళ్యాణ లక్ష్మి , షాదీముబాక్ చెక్కుల పంపిణీ

**సైదాపూర్,విశాల భారతి:** సైదాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అంతకుముందు ఎలబోతారం గ్రామం నుండి సైదాపూర్ వరకు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ యువ నాయకులు ఇంద్రనీల్ బాబు పాల్గొన్నారు. సుమారు 30 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో చేరారు. సైదాపూర్ మండలంలో 38 మంది కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ లబ్ధిదారులకు 38,04,408 రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ, అలాగే సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7గురు లబ్ధిదారులకు 2,18,000 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని, వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కెసిఆర్ ది అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలు అభివృద్ధి పరిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు కొండ గణేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమవారం రాజయ్య, పైడిమల తిరుపతి గౌడ్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అర్వింద్ సోషల్ మీడియా టైగర్...!

- అధిష్టానమూ గుర్తించిన వైనం..!!
- అర్వింద్‌కు సోషల్ మీడియా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు...
- బిఆర్ఎస్ ఇంకా మేల్కోలేదు.. ఎప్పుడో మరి..!



**నిజామాబాద్, విశాల భారతి:** నిజామాబాద్ ఎంపీ అర్వింద్ గెలిచిన తరువాత మోడీతో పసుపు బోర్డు ఏర్పాటు చేయిస్తామని చెప్పి అది నా ఘనతే అని చెప్పుకొస్తున్నారు.. ఎంపీని అధిష్టానం బాగా గుర్తించింది. అందుకే అధిష్టానం అతనికి సోషల్ మీడియా కమిటీ చైర్మన్‌ను చేసేసింది ఏకంగా. అవును మరి బీజేపీ సోషల్ మీడియాకు అంత ప్రయార్టీ ఇస్తుంది. కానీ బిఆరెస్సే దాన్ని పట్టించుకోవడం లేదు. అందుకే బిఆర్ఎస్ పరిస్థితి ఇలా దారుణంగా తయారయ్యింది. మంత్రి ప్రశాంత్‌రెడ్డిని, లేదా ఎమ్మెల్సీ కవితను తిట్టాలి. కేసీఆర్ లేదా కేటీఆర్‌ను టార్గెట్ చేయాలి. పెద్ద గీత పక్కన చిన్న గీత గీస్తే తాను పెద్ద గీతనే అవుతాననే సిద్ధాంతం బాగా వంట పట్టించుకున్నాడు అర్వింద్. నోటికొచ్చిన బూతులు మాట్లాడేస్తాడు. కొత్త బూతు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అతనే. ఎంతగా తిడితే అంతగా జనం ఆదరిస్తారని ఫిక్స్ అయిపోయాడు. అధిష్టానం కూడా అర్వింద్ 'టాలెంట్'ను గుర్తించింది. సోషల్ మీడియా కమిటీకి చైర్మన్‌ను చేసేసింది. ఇదో సంబురం మరి. పసుపు బోర్డు తెస్తానని ఐదేండ్లు మోసం చేసి కాలయాపన చేసి పసుపు రైతులను నిండా ముంచి ఇప్పుడు బోర్డు ఏర్పాటు చేస్తున్నాం చూశావా.. అంటూ కాలరెగరేసుకున్న ఎంపీది రెండు వైపులా పదునే. ఆనాడు అట్ల మాట్లాడినా చెల్లుబాటయ్యింది.. ఈనాడు ఇట్ల మాట్లాడినా చెల్లు బాటు అయ్యేలా చూసుకుం టున్నాడు. అందుకే అర్వింద్ సోషల్ మీడియా టైగర్.

విశాల భారతి
vishalabharathi
Telugu Daily





# కేసీఆర్‌హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

■ **ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**భువనగిరి టౌన్, విశాల భారతి:** కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు బుధవారం భువనగిరి మండల కేంద్రంలో వాడాయి గూడెం గ్రామ సర్పంచ్ గుండు మహేష్ గౌడ్ టీ డబ్బులు జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యం లోయాదవ కమ్యూనిటీ హాల్ ఎస్సీ గౌడ సంఘం సిసి రోడ్లు మిధున నగర్ సిసి రోడ్డు డ్రైన్ శంకు స్థాపనలను ఎమ్మెల్యే ప్రారంభించారు. యువ కులకు క్రీడా సామాగ్రి, కిట్టులను మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాత అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతుందని, తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని, వరి పంటలో దేశంలో రెండో స్థానానికి చేరుకున్నామని, రాష్ట్రం లో క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలని ఏర్పాటుచేసి క్రీడా సామాగ్రిని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు బతుకమ్మ చీరలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ రాజు రెడ్డి మండల అధ్యక్షుడు జనగాం పాండు ఎంపీపీ నరాల నిర్మల జడ్పిటిసి బీరు మల్లయ్య, మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ ఓం ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్ యూత్ జడలయశీల్ గౌడ్,ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు మహిళలు కార్య కర్తలు తదితరులుగ్రామ నరసింహ తదితరులు పాల్గొన్నారు.






# గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కేసిఆర్ తోనే సాధ్యమయ్యింది

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజ కవర్గం మానాల గ్రామం, తండాల్లో పలు అభి వృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం, పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. హనుమాన్ తండా గొర్రె గుండం రోడ్ రూ. 1.12 కోట్లతో పనులకు శంకుస్థా పన, మానాల రుద్రాంగి రోడ్ పై తాతమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులకు 2.20 కోట్లతో శంకుస్థాపన, మానాల మున్నూరు కాపు పటేల్ ఫంక్షన్ హాల్ లో గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ చేశారు. పలు కుల సంఘ భవన నిర్మాణాలకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీల అందజేశారు. అనంతరం 20 లక్షలతో నూతనంగా నిర్మించిన దేగావత్ తండా గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గానికి చివరి గ్రామమైన మనాల అంటే తనకు సొంత గ్రామంతో సమానంగా చూస్తానని, ఇక్కడి తండా ప్రజల కల్మషం లేని ప్రేమ తనకు ఇష్టమన్నారు. మనాలా గిరిజన ప్రజల 762 కుటుంబాలకు 1750 ఎకరాలు పోడు పట్టాలు పంపిణీ చేసుకో వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇక నుండి మీ భూములకు మీరే రా రాజులు అని, గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపణీ ఒక్క కేసిఆర్ తోనే సాధ్యమయ్యింది అన్నారు. మానాల గ్రామంలో 11 కులాలకు సంఘ భవనాలకు తీజ్, సేవాలల్ భవనాలు 67 లక్షలు, 60 లక్షలు ఇతర సంఘ భవనాలకు ఇచ్చామని మొత్తం ఒక్క గ్రామంలోనే 1.27 కోట్లు సంఘ భవనాలకు నిధులు ఇచ్చామని చెప్పారు. 16 తండాలు ఉంటే 4 గ్రామ పంచాయితీలు అధికారులు ప్రపోజల్ చేస్తే, గిరిజన ప్రజల అభీష్టం మేరకు తాను 8 గ్రామ పంచాయితీలు చేయించానని అన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిపై ముఖ్యంగా యువత ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు,గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన చెన్నూరు యువకుడు



**పాలకుర్తి, విశాల భారతి :** జనగామజిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మాదాసు ప్రవీణ్ కానిస్టేబుల్ రాత పరీక్షల లో అర్హత సాధించాడు, మాదాసు నర్సయ్య ఐలమ్మ కు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు వీరిది వ్యవసాయ కుటుంబం వృత్తి పరంగా గీతా వత్తి చేసుకుంటూ ఎంతో కష్టపడి తన పిల్లలను చదివించి ప్రయోజకుల ను చేశారు ప్రవీణ్ కు కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు తోటి స్నేహితులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



# ప్రజా ఆశీర్వాదంలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే

■ **నమస్తే బాదుగుణలో ఫుల్ జోష్**

**ఆర్మూర్, విశాల భారతి.** నందిపేట మండలం లోని బాదుగున గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ బి అర్ ఎస్ నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు ఆసన్న గారి జీవన్ రెడ్డి ప్రజా ఆశీర్వాదం సభలో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు, ఎమ్మెల్యేకు ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నీరాజనం పలికారు మరోసారి గెలిపించి తనను కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు ఎమ్మెల్యే ప్రసంగించిన సమయంలో కార్యకర్తలు ఈలులతో ఉత్సాహపరిచారు

**క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే**

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి క్రికెట్ కిట్ ను ప్రారంభించి యువకులను ఉత్సాహపరిచారు యువకులకు క్రీడలు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు

**చెక్కులు పంపిణీ**

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మరియు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసి బారాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గురించి చెక్కుల రూపంలో ప్రజలకు చూపించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టేటి భోజ రెడ్డి , ఎంపిటిసి మక్కూర్ మనోజ్ రావు ఉప సర్పంచ్ నిరడి రవీందర్, ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుజ్జ దేవేందర్, డైరెక్టర్ పరేడి గంగారెడ్డి మాజీఉప సర్పంచ్ చిట్టేటి జనార్ధన్ రెడ్డి, మాయాపూర్ సర్పంచ్ మెరుగు అనురాధ సుభాష్ గౌడ్ , ఉమ్మడ సర్పంచ్ రాముడ పోశెట్టి, సీనియర్ కార్యకర్తలు గడ్డం చిన్న గంగా రెడ్డి, సాయారెడ్డి, సల్ల జీవన్ రెడ్డి, రొడ్డ రవి,నక్కల ప్రమోద్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు దేశింఢ్ల సాగర్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# సీఎం కేసిఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బాల్కొండ, విశాల భారతి:** అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించినందుకు గాను వారు సీఎం కేసిఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన సమ్మెకు ఫలితం దక్కిందని అన్నారు. తమ సమస్యలను నెరవేర్చినందుకు సీఎం కేసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు దేవగంగు, ప్రమీల,గంగాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 'తండా బాట'ను సక్సెస్ చేయాలి

■ **బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి**

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చే ఈ నెల 7వ తేదీన జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు ,9వ తేదీన తొర్రూరు లో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేసే విధంగా పాటుపడాలని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ 7వ తేదీన వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, తండాబాట కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు,బతుకమ్మ చీరల పంపిణీ,సింగారాజుపల్లి తుమ్మ గార్డెన్ లో మహిళా సంఘాలకు డిసిసి బ్యాంక్ చెక్కుల పంపిణీ కార్యక్రమ సభని విజయవంతం చేయాలని..యువత బైక్ ర్యాలీతో దయన్న వెంట అధిక సంఖ్యలో పాల్గొనాలని.. 9వ తేదీన తొర్రూరు లో జరిగే కేటీఆర్ సభకి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, మండల యువజన నాయకులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు



# కానిస్టేబుల్ గా ఎంపికైన సుమన్ కు సన్మానం

**తుంగతుర్తి, విశాల భారతి:** తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన గుండగానిసుమన్ ను తుంగతుర్తి మండల ఓబిసి అధ్యక్షుడు రుద్ర రామచంద్రు సాల్వతో సన్మానించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూకానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో గత కొన్ని రోజులుగా ఇంటి వద్ద ఉంటూ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. తొలి మహిళా కానిస్టేబుల్ గా పోలేపక సౌందర్య ఎంపిక కావడం చాలా సంతోషమని అన్నారు. గ్రామం నుంచి తొలి మహిళా కానిస్టేబుల్ గా ఎంపిక కావడం గౌరవంగా ఉంది అని అన్నారు. గానుగుబండ గ్రామం నుంచి కానిస్టేబుల్ గా వీరిద్దరూ ఎన్నిక కవడం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోర జలంధర్.కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుపులి సత్యమ్మ, వెల్లిశాల వెంకన్న,అబ్బ గాని వేణు, మద్దెల సునీత,గుండ్ల పద్మ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రంగారెడ్డి ఎన్నిక

■ **ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి స్వామి రెడ్డి**





**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి రెడ్డి సంఘం నూతన కమిటిని గురువారం ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా సింగిరెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి స్వామిరెడ్డి, కోశాధికారిగా సింగిరెడ్డి రాజేశ్వరరెడ్డి, డైరెక్టర్ లుగా సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రవిందర్ రెడ్డి,రాజిరెడ్డి,లింగారెడ్డి,వడ్లకొండ నరేందర్ రెడ్డి,కలువల రాజేశ్వర్ రెడ్డి,కలువల సంపత్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘం సభ్యులంతా ఐక్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల రెడ్డి కుల సంఘం సభ్యులంతా హర్షం వ్యక్తం చేశారు.

# ‘భూ వ్యవహారాల్లో పోలీసుల జోక్యం సరికాదు’



**తొర్రూరు, విశాల భారతి**:భూ వ్యవహారాల్లో పోలీసుల అతి జోక్యం సరికాదని సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్, మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో నిర్వహించిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడారు. పట్టణంలోని 278/బీ సర్వే నెంబర్ లో 38 గుంటల భూమిని తనతోపాటు ముత్తినేని జయ ప్రకాష్, అన్నా బత్తుల ప్రభాకర్ రావు లు కలిసి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాగా సదరు భూమిలో 24 గుంటలు తాను, సోదరుడు జయ ప్రకాశ్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన 14 గుంటల భూమి ముగ్గురి మధ్య ఉందని, దాన్ని అతిక్రమిస్తూ ప్రభాకర్ రావు ఫోర్జరీ సంతకాలతో దొంగ కాగితాలు సృష్టించి సదరు భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నాడన్నారు. ఈ భూ వివాదం కేసు కోర్టులో పెండింగులో ఉందని తెలిపారు. కోర్టులో కేసు ఉండగా ప్రభాకర్ రావు ఇటీవల అక్రమంగా ప్రహరీ గోడ కట్టాడని, ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు సైతం చేశామని తెలిపారు. తాను నడుపుతున్న సిద్ధార్థ పాఠశాలకు కిరాయి గుండాలతో వచ్చి తన సోదరుడిపై ప్రభాకర్ రావు దాడికి సైతం పాల్పడ్డాడని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడిగా చలామణి అవుతున్న ప్రభాకర్ రావు కు మద్దతుగా సిఐ సత్యనారాయణ నిలుస్తున్నాడని, తాజాగా తన సోదరున్ని బెదిరించి ప్రభాకర్ రావు భూమితో సంబంధం లేదని సీఐ సంతకం పెట్టించాడని తెలిపారు. సీఐ గులాబీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. నేరస్తులను అదుపు చేయాల్సిన పోలీసులు అదుపుతప్పుతున్నారని, భూ ఆక్రమణ దారులతో జట్టు కట్టి.. ఆర్థిక, స్థిరాస్తి వ్యవహారాల్లో బెదిరింపులకు బెదిరింపులకు పాల్పడటం సరి కాదన్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న భూముల వ్యవహారాల్లో పోలీసులు తల దూర్చవద్దని, సీఐ అదే మాదిరి వ్యవహరిస్తే డీజీపీ, ఎన్నికల కమిషన్ ను ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు.



# సేవలాల్ విద్యార్థి సేన నూతన కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.అలాగే నూతన కమిటీ ఎంపిక చేయడం జరిగింది. సేవలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు గిరిజన ప్రజలు ఎలా జీవించారో, అలాగే గిరిజన జాతి మూలాల గురించి, రజాకార్లు పరిపాలించిన తీరు గురించి ,గిరిజన అమరవీరులు చేసిన త్యాగాల గురించి ఎన్ని కష్టాలు పడ్డారో వివరించి చెప్పడం జరిగిందని..ధర్మపురం గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోతు టాను నాయక్,వారి కుటుంబ సభ్యులు చేసిన పోరాటాల గురించి చెప్పడం జరిగిందని.. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 10 సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా ఇప్పటివరకు గిరిజనుల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని..తండాలో రోడ్డు సౌకర్యం లేక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాక గిరిజన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని..విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని.. ఎందుకంటే ఉన్న ఒక్క బస్సు కూడా టైం కి అందక విద్యార్థులు కళాశాలకు లేటుగా వెళ్లడం జరుగుతుందని..కావున వెంటనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని..రాబోయే రోజులలో సేవాలాల్ విద్యార్థి విభాగం తరపున ఉద్యమాలు ఉధృతం చేస్తున్నాను హెచ్చరించడం జరిగింది.నూతన కమిటీ ఎన్నిక శ్రీనివాస్,సాయి,అభినేష్,శ్రీ చైతన్య,దీపిక,నవ్య, మౌనిక,రాజేశ్వరి,శాలిని లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# నెరవేరిన పాలకుర్తి ప్రజల కల

■ **50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్‌చేస్తూ జీవో జారీ**

■ **సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్, కేటీఆర్‌కు ‘ఎర్రబెల్లి’ కృతజ్ఞతలు**

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి ప్రజల ఎన్నో ఏండ్ల కల..పాలకుర్తి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను 50 పడకల దవాఖాన ను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు సెప్టెంబర్ 4 న పాలకుర్తి పర్యటనలో మంత్రి హరీశ్ రావు ఇచ్చిన హామీని గురువారం నిజం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తెలంగాణ వైద్య విధాన పరిషత్ జీవో జారీ చేసింది. రూ 17 కోట్ల 50 లక్షలకు పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చింది. త్వరలోనే పనులు ప్రారంభించాలని ఆదేశించింది. ఈ సందర్భంగా పాలకుర్తి ప్రజల కలను నెరవేర్చిన సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ హరీశ్ రావులకు రుణపడి ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జీవో జారీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.



# కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి:** కేసీఆర్ ప్రభుత్వంలో తండాలకు మహర్దశ వచ్చిందని కురవి జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు అన్నారు. గురువారం కాకులబొడు తండా నుంచి ఖీమా తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు మరియు జంగిలి గొండ x రోడ్ నుండి కాకులబొడు తండా వరకు ఒక కోటి ఇరవై లక్షలు మొత్తం 2 కోట్ల 40 లక్షలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో మంజూరీ అయిన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి తండాకు సీసీ రోడ్లు, బీటీ వచ్చినాయని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని, కాని కేసీఆర్ గిరిజనులను అభివృద్ధి లో అగ్రభాగాన నిలిపారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ కి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కాకులబొడు తండా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాణోత్ భద్రు, నేరడ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లెపాక మధు, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు కిషన్, ఉప సర్పంచ్ వీరేందర్, నాయకులు వీరన్న, శంకర్, బాబురావు, భిక్షపతి, సేవ, శ్రీధర్, రమేష్, లింగన్న, సిరి, లక్కు, బిచ్చు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని శాలిగౌరారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా మండలం లోని గురజాల గ్రామంలో 15 లక్షలతో నిర్మించిన సబ్ హెల్త్ సెంటర్ ను అధ్యక్షులు శ్రీనివాస్, మండల వైద్యాధికారి డి. వెంకన్న తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించేందుకు కెసీఆర్ కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి నక్క శంకరమ్మ, ఉప సర్పంచ్ అలకుంట్ల వెంకన్న,పంచాయితీ కార్యదర్శి కట్టంగూరి మహేష్,ఎఎన్ ఎం నాగమణి, నాగమ్మ,నాయకులు పనికర కమలాకర్, నిమ్మనగోటి శ్రీనివాస్, పొన్నెబోయిన వెంకన్న, రాచకొండ గణేష్,ముత్యాల వెంకన్న,తోగిటి నర్సింహా చారి,కోక మల్లయ్య,వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.అనంతరం గ్రామ పంచాయితీ వద్ద మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ శ్రీనివాస్ , ఎంపీటీసీ నక్క శంకరమ్మ పంపిణీ చేశారు.

# 'కొక్కిరేణి' లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడు

**మునగాల, విశాల భారతి:** సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామం నుంచి మొదటి సారి ఓ యువకుడు కానిస్టేబుల్ఉద్యోగం సాధించాడు. యల్లావుల సుధీర్ ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యాడు. పేద కుటుంబంలో పుట్టిన సుధీర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో హైద్రాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. గ్రామం నుండి మొదటి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సుధీర్ గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.





# మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదేశాల మేరకు బతుకమ్మ చీరల పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ సాంప్రదాయంలో బతుకమ్మ పండుగను ఆడపడుచులకు ఘనంగా నిర్వహించుకుంటారు. కావున మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు అండగా ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలు ప్రతి సంవత్సరం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రకళ,ఎల్లయ్య,బాలకృష్ణయ్య,జైపాల్,పెద్దయ్య,మమతా,భాగ్యమ్మ,అనంతమ్మ,జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలను కాంగ్రెస్‌లోకి రాకుండా అడ్డుకుంటున్నరు

■ షర్మిల పీఏ నంద్యాల రవీందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం వైఎస్సార్‌తెలంగాణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు వాలురి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్‌షర్మిల పీఏ నంద్యాల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా రాష్ట్రంలో వైఎస్సార్టీపీ కాంగ్రెస్ పార్టీలా విలీనం ఉంటుందా? లేదా? అనే విషయం గురించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కొంతమంది ముఖ్య నాయకులే కావాలని కాంగ్రెస్‌లోకి రాకుండా షర్మిలను అడ్డుకుంటున్నారని , ఆమె వస్తే వాళ్ళ ఆటలు సాగవాని ఆమె పార్టీలోకి వస్తే లీడ్ రోల్ చేస్తుందని భయపడి ఇదంతా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం లేకపోతే సొంతంగా 119 స్థానంలో ఒంటరిగా పోటీ చేస్తామని కార్యకర్తలు నాయకులు అధైర్య పడద్దని అధిష్టానం ఎలా చెప్తే అలా నడుచుకోవాలని ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, కూసుమంచి మండల అధ్యక్షులు వై వి రెడ్డి, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, కార్యదర్శి అన్న బత్తుల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు జగన్నాథ రెడ్డి, కొత్త బాలాజీ, వైయస్సార్ వీరాభిమాని తోట చిన్న వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ అధ్యక్షులు వెంకయ్య, దూదిమెట్ల వెంకట్, బానోత్ సీతారాం, కోడి ఎలమంచి, కట్ల రాము, నాయని పట్టాభి, సందీప్ రెడ్డి, సురేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రాణి దుర్గావతిని స్ఫూర్తిగా తీసుకోవాలి

■ అడ్వకేట్‌పాయం రవివర్మ

**భద్రాచలం, విశాల భారతి:** ఆదివాసీల రాజమాత, ఆదివాసీల ఉనికిని బయట ప్రపంచానికి తెలియజేసిన మహారాణి రాణి దుర్గావతి అని బాస్ సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ కొనియాడారు. రాణి దుర్గావతి 499వ జయంతి స్థానిక పాత మార్కెట్లో వున్న విగ్రహానికి బాస్ కమిటీ తరపున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రవి వర్మ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే మహమ్మదీయ రాజులకు ప్రతి ఒక్కరు లొంగి రాజ్యాలను అప్పజెప్పే సమయంలో మదన్ మహల్ కొండలనే కేంద్రంగా యుద్ధ రంగంలో దిగి ప్రత్యక్ష పోరాటానికి పూనుకుని గోండ్వానా రాజ్యంలో 16 సంవత్సరాల పాటు అడుగుపెట్టకుండా అక్బర్ లాంటి పెద్ద పెద్ద రాజులకు దీటుగా నిలబడి నిలిపివేయడం జరిగిందని అట్లాంటి ఘన చరిత్ర కలిగిన పోరాట యోధురాలు రాణిదుర్గావతి అని అన్నారు. అదే విధంగా సంఘం ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం ఆదివాసీలతోనే ప్రారంభం అయింది అని,స్వయం పాలన కోసం ఎందరో ఆదివాసీ వీరులు ఆ పోరాటంలో పాల్గొని అమరులయ్యారు అని అన్నారు.అందులో ఆదివాసీలకు చెందిన వీరవనిత రాణి దుర్గావతి పాల్గొనడం ఎంతో విశేషం అని అన్నారు.ఆమె ఉద్యమ స్ఫూర్తితో మరింత ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మ, ముఖ్య సలహా దారు పూనెం వీరభద్రం, సభ్యులు పూనెం నాగేశ్వరావు, ఇర్ప శ్రీనివాస్, ఇర్ప సత్యం, పెనుబల్లి భద్రమ్మ మరియు ప్రజా నాయకులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు మహిళలు పాల్గొని నివాళులు అర్పించారు.



# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

■ కోదాడ గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం

**కోదాడ, విశాల భారతి:** విద్యార్థులు కష్టపడి చదివి ప్రతిభ చూపితే తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని కోదాడ బాపూజీ శాఖ గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీమ్ అన్నారు. గురువారం కోదాడ గ్రంథాలయంలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగం సాధించిన నరేష్, గోపి, నాగేంద్ర బాబు, ఇస్లామ్, వెంకటేష్, పావని, ప్రేమ్ చంద్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మెరుగైన సమాజం నిర్మాణ కోసం తమ వంతు కృషి చేయడంతో పాటు న్యాయం కోసం వచ్చే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను చేరదీసి వారికి అండగా నిలవాలి అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు నిరుత్సాహానికి గురికాకుండా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, తిరుమలగిరి రాధాకృష్ణ, సంగిశెట్టి గోపాల్, పబ్బా గీత, ఓరుగంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

**తొర్రూరు, విశాల భారతి:** కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ లు తెలిపారు.శ్రీ నిధి,మెప్మాల ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల, కంటాయపాలెం, నాంచారి మడూరు, అమ్మాపురం, తొర్రూరు రైతు వేదికలలో 4వ విడత కుట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు సహకారంతో రూ.5.17 కోట్లు వెచ్చించి పాలకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో కుట్టు శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క మహిళపై రూ.17 వేల వరకు ఖర్చు చేస్తున్నారని స్పష్టం చేశారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా టైలరింగ్ మిషన్ అందించడంతోపాటు సర్టిఫికెట్లు అందిస్తున్నారని గుర్తు చేశారు. కుట్టు శిక్షణతో మహిళలకు స్థానికంగా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సొంత కాళ్లపై నిలదొక్కుకునేందుకు కుట్టు శిక్షణ దోహదపడుతుందన్నారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సంగెంలో ఏర్పాటు చేసే టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. కేఎన్ఆర్ కంపెనీ, పోకర్నా గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మంత్రి దయాకర్ రావు కుట్టు మిషన్లు మహిళలకు సమకూర్చుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నకరికంటి కొమరయ్య, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అంకుస్, సర్పంచ్ లు వల్లపు శోభ యాకయ్య,పందుల యాకయ్య, శ్రీపాల్ రెడ్డి,ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, కుంభం సుకన్య,దీకొండ కవిత బిక్షపతి,పల్లె దేవమ్మ,ఏపీఎం ఉపేందర్,హరిపిరాల ఉప సర్పంచ్ చెంచర్ల రాజు,వార్డు సభ్యులు ఉప్పమ్మ,జయమ్మ, మంజుల,తోట మురళి, నాయకులు గోసంగి భాస్కర్, రాఘవ రెడ్డి, మల్లేష్, బుర్రి మురళి,సీసీలు రేణుక, ఉషారాణి,పద్మావతి, ఉమాదేవి,వెంకటయ్య, మహిళా సంఘం నాయకురాలు లలిత,సీఏ వీరన్న,శిక్షకురాలు రేష్మ, సృజన తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు నమోదుకు చివరి అవకాశం

■ తహసీల్దార్ నాగేశ్వరరావు



**నడిగూడెం, విశాల భారతి:** ఓటు హక్కు కు నమోదుకు చివరి అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించినట్లు తాసిల్దార్ టీ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు 1 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు దర్ఖాస్తు చేసుకోవాలని కోరారు. నామినేషన్ తేదీ ముగింపు 10 రోజుల ముందు వరకు గడువు ఉన్నదని అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలివ్వాలి

**నడిగూడెం, విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన వేతనాలు అమలు పరచాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లించాలని కనీస వేతనం 22000 ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఈనెల తొమ్మిదిన చలో కలెక్టరేట్ ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమా, రహీమ, నాగమ్మ, మణెమ్మ, అంజమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.




# కానిస్టేబుల్‌గా ఎంపికైన తాళ్లపెల్లి సంతోష్

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ గ్రామం నుండి తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టుకు తాళ్లపెల్లి సంతోష్ ముదిరాజ్ ఎంపిక కావడం జరిగింది. నిరుపేద పేద కుటుంబంలో పుట్టిన తాళ్లపెల్లి సంతోష్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో గత కొన్ని రోజులుగా ఇంటి వద్ద ఉంటూ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు.పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. కానిస్టేబుల్ ఉద్యోగం రావటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.నాకు కానిస్టేబుల్ ఉద్యోగం రావడానికి నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే అని అన్నారు.అదేవిధంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామం నుండి కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సంతోష్ గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు గ్రామస్తులు,కుటుంబం సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు తదితరులు అభినందనలు తెలిపారు.





# పల్లెల్లో జోరుగా 'ఊరు మనదిరా కాంగ్రెస్ మనదిరా'

**మునగాల, విశాల భారతి:** కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను తిరుగుతూ గురువారం మునగాల మండలంలోని కొక్కిరే ణి, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం, మునగాల గ్రామాలలో కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు పందిరి నాగిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నాగి రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజలను నేరుగా కలిసి ప్రజల సమస్యలపై అవగాహన కనిపిస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రా లలో అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జలంధర్ భగత్, శ్రీను, ఉపేందర్, హరీష్, బిక్షం, గోవిందమ్మ, తేజ, అంతోని, అన్నిగ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# కొత్తగూడెం నుంచి తొలి మహిళ కానిస్టేబుల్‌గా భవాని

**తుంగతుర్తి , విశాల భారతి:** తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంనుంచి తొలి మహిళా కానిస్టేబుల్ (సివిల్)గా నలమాస భవాని ఎంపికైంది. బుధవారం విడుదలైన కానిస్టేబుల్ తుది ఎంపిక జాబితాను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. కొత్తగూడెం గ్రామానికి చెందిన నలమాస వెంకన్న, బల్లమ్మల కూతురు భవాని 1-9వ తరగతి వరకు గ్రామ పాఠశాలలో చదివింది. పదో తరగతి తుంగతుర్తిలోని శారద హైస్కూల్‌లో, ఇంటర్ తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యనభ్యసించింది. ఆ తరువాత పెళ్లి కావడంతో ఓపెన్‌లో డిగ్రీ పూర్తి చేసింది. పోలీస్ ఎంపిక పరీక్షల్లో అన్నింట్లో మెరిట్ రాగా, ఎస్ఐ ఎంపికలో కొద్దిలో మిస్సయ్యింది. చివరికి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది.

**భర్త సహకారంతోనే ఉద్యోగ సాధన**

భవానికి పెళ్లయి.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయినా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న కోరికను భర్త వర్థెల్లి మహేశ్‌కు తెలిపింది. ఇందుకు ఆయన కూడా పూర్తిగా సహకరించారు. మూడేళ్లపాటు పిల్లలను భర్త వద్ద వదిలి పోటీ పరీక్షలకు విజయవాడ, హైదరాబాద్‌లలో కోచింగ్‌కు వెళ్లింది. ఇటు ఫిజికల్, అటు రాత పరీక్షకు సిద్ధమైంది. 'నా విజయంలో నా భర్త సహకారం ఎంతో ఉంది. ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉంది. మా గ్రామంనుంచి తొలి మహిళా కానిస్టేబుల్‌గా ఎంపికవడం గర్వంగా ఉంది' అని భవాని తెలిపింది. కాగా, గ్రామంనుంచి కానిస్టేబుల్‌గా ఎంపికైన భవానిని గ్రామస్తులు అభినందించారు.





# 8న 'భగవంత్ కేసరి' థియేట్రికల్ ట్రైలర్

రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న కొద్దీ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ 'భగవంత్ కేసరి' మేకర్స్ ప్రమోషన్స్ లో జోరు పెంచారు. టీజర్ నుంచి పాటల వరకు సినిమా ప్రమోషన్ ఎలిమెంట్స్ మ్యాసివ్ బజ్‌ని సృష్టించాయి. ఇప్పుడు, సినిమా థియేట్రికల్ ట్రైలర్‌కి సమయం ఆసన్నమైంది. అక్టోబర్ 8న ట్రైలర్ విడుదల చేస్తున్నట్లు మేకర్స్ యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో బాలకృష్ణ చేతిలో కర్రతో కుర్చీపై కూర్చున్న విజువల్ కనిపిస్తుంది. బాలకృష్ణ ఇంటెన్స్ గా చూస్తుండగా, అతని వెనుక పోలీసు అధికారులు నిలబడి ఉన్నారు. మాస్, యాక్షన్ అంశాలతో పాటు, సినిమాలో హృదయానికి హత్తుకునే భావోద్వేగాలు కూడా ఉంటాయి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

విక్టరీ వెంకటేష్ ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకులముందుకు రానుంది. యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని విడుదల చేయడానికి పండుగ సీజన్ బెస్ట్ ఛాయిస్ మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసినట్లుగా, జనవరి 13 న పండుగకు ఒక రోజు ముందు సైంధవ్ రాబోతున్నాడు. పోస్టర్‌లోవెంకటేష్, బేబీ సారాతో కనిపించారు. వెంకటేష్‌కు సంక్రాంతి మోస్ట్ సక్సెస్ ఫుల్ సీజన్. లాంగ్ హాలీడేస్ సినిమాకి అడ్వాంటేజ్ కానున్నాయి. అంతేకాకుండా, ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి మేకర్స్ కు తగినంత సమయం లభిస్తుంది.

# సంక్రాంతి బరిలో 'సైంధవ్'





# ఏప్రిల్లో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ భారీ బడ్జెట్ మూవీ ప్రారంభం

మేన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్.. ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని అభిమానాన్ని, క్రేజ్‌ను సంపాదించుకున్న హీరో. ఆయన కథానాయకుడిగా కె.జి.యఫ్, కె.జి.యఫ్ 2 వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్‌ను తెరకెక్కించి త్వరలోనే సలార్‌తో సందడి చేయనున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' మూవీ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న భారీ బడ్జెట్ చిత్రం, ఏప్రిల్ 2024 నుంచి ప్రారంభం కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఎంతో ప్రెస్టీజియస్‌గా ఈ చిత్రాన్ని రూపొందించనున్నాయి. ఈ సినిమాపై ఎలాంటి అంచనాలుంటాయో అందరికీ తెలిసిందే. ఈ ఎక్స్‌పెక్టేషన్స్ ధీటుగా మేకర్స్ మూవీని నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌ను డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సిద్ధం చేస్తున్నారు. అందరూ ఆశ్చర్యపోయేలా భారీ యాక్షన్ చిత్రాలను తెరకెక్కించే ఈ డైరెక్టర్ మరోసారి ఎన్టీఆర్‌తో అందరినీ మెప్పించేలా యాక్షన్ థ్రిల్లర్‌ను తెరకెక్కించబోతున్నారు.

# ఇటలీలో #గోపీచంద్32 షూటింగ్ ప్రారంభం




'మాచో స్టార్' గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల కొత్త దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ ప్రొడక్షన్ నెం.1 ఇటీవలే పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. మాస్, ఫ్యామిలీస్ ని సమానంగా మెప్పించే యాక్షన్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను రాయడంలో, తీయడంలో సిద్ధహస్తుడైన శ్రీను వైట్ల, గోపీచంద్ ను ఇంతకు ముందు చేయని పూర్తి భిన్నమైన పాత్రలో చూపించడానికి ఒక హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందించనున్నారు. భారీ బడ్జెట్‌తో లావిష్ గా రూపొందనున్న ఈ చిత్రం షూటింగ్ తాజాగా ఇటలీలో ప్రారంభమైంది. ఇటలీ, మిలాన్ లోని కొన్ని అద్భుతమైన లోకేషన్స్ లో హీరో గోపీచంద్ తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలని చిత్రీకరిస్తున్నారు. సినిమాలో చాలా భాగం విదేశాల్లోని కొన్ని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యుత్తమ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# స్పార్క్ లైఫ్'నుంచి సాంగ్

అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న 'స్పార్క్ లైఫ్' సినిమాతో విక్రాంత్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాతో హీరోగా మాత్రమే కాకుండా.. కథా రచన, స్క్రీన్ ప్లేను కూడా అందిస్తున్నారు. ఈ మూవీలో మెహరీన్ పిర్జాడా, రుక్షర్ ధిల్లాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హృదయం, ఖుషి చిత్రాలతో అందరినీ ఆకట్టుకున్న హేషమ్ అబ్దుల్ వాహబ్ ఈ మూవీకి సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ మూవీ చిత్రీకరణ పూర్తయింది. ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించేందుకు చిత్రం త్వరలోనే రాబోతోంది. నవంబర్ 17న ఈ సైకాలిజికల్ థ్రిల్లర్ మూవీ థియేటర్లోకి రాబోతోంది. యమా ఆనందం అనే పాటతో ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించింది చిత్రయూనిట్. ఆల్రెడీ ఈ పాట యూట్యూబ్‌లో 20 మిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టి చార్ట్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సెకండ్ సింగిల్ 'ఇది ఇది మాయ'ను రిలీజ్ చేసి మళ్లీ శ్రోతలను కట్టిపడేసేందుకు చిత్రయూనిట్ రెడీ అయింది. నేడు ఈ చిత్రయూనిట్ తిరుమలలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంది. తిరుపతిలోనే ఈ రెండో పాటను రిలీజ్ చేశారు. విజువల్స్, ఫారిన్ లొకేషన్స్ అద్భుతంగా ఉన్నాయి. విక్రాంత్, మెహరీన్‌ల మీద చిత్రీకరించిన ఈ పాటలో వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా పండినట్టుగా కనిపిస్తోంది.ఈ సెకండ్ సింగిల్ లిరికల్ వీడియో తరువాత సినిమా మీద మరింతగా అంచనాలు పెరిగినట్టు అయింది.



# 9న అంబాజీపేట మ్యారేజి బ్యాండు



సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు". ఈ చిత్రాన్ని జీఏ 2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ను ఈ నెల 9న రిలీజ్ చేయబోతున్నారు. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సందర్భంగా లీడ్ యాక్టర్స్ అందరూ ఉన్న పోస్టర్ రివీల్ చేశారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న"అంబాజీపేట మ్యారేజి బ్యాండు"సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్ లో సుహాస్ కనిపించనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ తుది దశలో ఉందీ సినిమా. త్వరలోనే థియేటర్స్ ద్వారా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# అందానికే అందం

అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చాయి. గ్లామర్ వరల్డ్ లో ఎలా ఫోకస్ అవ్వాలో! టెక్నిక్ పట్టుకుని ముందుకెళ్తుంది. చిట్టిపొట్టి దుస్తుల్లో...బికినీ అందాల్లో..స్కిన్ షోతో యువతని ఎలా ఆకర్షించాలో! పనిగట్టుకుని షో చేస్తుంది. తాజాగా బ్యూటీ మరో హాట్ పిక్ తో ఇన్ స్టాలో సంచలనం రేపుతోంది. ఇదిగో ఇక్కడిలా డిజైనర్ దుస్తుల్లో సూపర్ హాట్ గాళ్ అనిపించింది. ఎద అందాల మత్తులో చిత్తు చేస్తోంది. థైషోతో దాడి చేస్తుంది. అమ్మడి ముస్తాబైన విధానం మరింత ఆకర్షణీయం. ఒంటిపై ఎలాంటి యాక్సరసీస్ ధరించకుండా నేచురల్ గానే ఆకట్టుకుటుంది. తలకి హెయిర్ క్లిప్ ధరించింది. ముఖా భాగమంతా లైట్ గా మ్యాకప్..పెదాల సనన్ని స్మైల్.. కవ్వించే ఆ కళ్లు సొగసరిని మరింత అందంగా మలిచాయి. ఇక అభిమానుల కామెంట్లకు హద్దు లేదు. గార్జియస్..బ్యూటిఫుల్..మైండ్ బ్లోవింగ్ అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక నిధిఅగర్వాల్ కెరీర్ సంగతి చూస్తే 'హరి హర వీరమల్లు' లాంటి క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడి టాలీవుడ్ ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది. సక్సస్ తో పాన్ ఇండియాలో ఐడెంటిటీ దక్కుతుందని ఆశపడుతుంది. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ అందుకుని సిసలైన లీగ్ లో అడుగుపెట్టాలని చూస్తోంది. కానీ తానెంత తొందరపడుతున్నా ఆ ప్రాజెక్ట్ అంతకంతకు ఆలస్యమ వుతుంది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచింది అన్నచందంగా కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ సవ్యంగా డేట్లు కేటాయించకపోవడంతో ఆ సినిమా షూటింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇటీవలే అవకాశాల కోసం ఫేమస్ స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసింది. ఈ పూజ కాస్త ఉపశమనాన్ని ఇచ్చినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ కాకపోయినా మాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటున్నట్లు వినిపిస్తుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.